

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శుక్రవారం 10-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00





# పాపం పండింది.. వేటు పడింది!






GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Health, Medical & Family Welfare Department - Director of Public Health & Family Welfare - Dr. C.Uma Gowri, Additional District Public Health Officer (ADPHO), presently working as DM&HO, Medchal- Malkajgiri District - Relief - Orders - Issued.

HEALTH, MEDICAL AND FAMILY WELFARE (E) DEPARTMENT

G.O.Rt.No.293 Dated:08.07.2026

ORDER:

On administrative grounds, Government hereby relieve Dr.C.Uma Gowri, Additional District Public Health Officer (ADPHO), from the post of District Medical & Health Officer, Medchal- Malkajgiri District with immediate effect with a direction to report before Director of Public Health & Family Welfare, Hyderabad.

2. Consequently, Dr.K.Anand, Civil Surgeon, RMO, Niloufer Hospital is hereby kept as in-charge to the post of District Medical & Health Officer, Medchal - Malkajgiri District with immediate effect until further orders.

3. The Director of Public Health & Family Welfare, Telangana, Hyderabad shall take necessary further action in the matter immediately.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.CHRISTINA Z.CHONGTHU
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Director of Public Health & Family Welfare, Telangana, Hyderabad.
The individuals through Director of Public Health & Family Welfare, Telangana, Hyderabad.
Copy to:
The DM&HO, Medchal-Malkajgiri District.
The Accountant General, Telangana, Hyderabad.
The Pay and Accounts Officer, Telangana, Hyderabad.
The Director of Treasuries and Accounts, Telangana, Hyderabad.
The P.S. to Hon'ble Minister (HM&FW).
The P.A. to the Principal Secretary to Government, HM&FW Department.
SF/SC.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

ఉమా గౌరీ పై వేటు జీవో కాఫీ

# "నేటిధాత్రి" అక్షర పోరాటం గెలిచింది.. ఉమాగౌరీకి వేటు పడింది

## •ఫలించిన నేటిధాత్రి అక్షర పోరాటం.

- •డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రధాన కార్యాలయానికి ఉమా గౌరిని అటాచ్ చేస్తూ ఉత్తర్వులు.
- •మేడ్చల్ జిల్లా డి ఏం అండ్ హెచ్ డి ఓ బాధ్యతలు నిర్వహించిన ఉమాగౌరి.
- •ప్రయివేటు ఆసుపత్రుల బెదిరించి లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు.
- •కింది స్థాయి ఉద్యోగులను విపరీతంగా వేదించే వారని విమర్శలు.
- •లంచాలు ఇవ్వని ఆసుపత్రులను నిర్దాక్షిణ్యంగా సీజ్ చేయడంపై పిర్యాదులు.
- •కొన్నేళ్లుగా ప్రయివేట్ ఆసుపత్రులు పడుతున్న ఇబ్బందులు.
- •ఉమా గౌరీ పై వేటు పడడం తో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సంబరాలు.
- •వేడుక చేసుకుంటున్న ప్రయివేట్ ఆసుపత్రులు.
- •పీడ విరగడ అయ్యిందని సంతోషం వ్యక్తం చేస్తున్న ఆర్ఎంపి లు.
- •డిఎం అండ్ హెచ్ ఓ గా బాధ్యత లు చేపట్టిన నాటి నుంచే అక్రమ వసూళ్లు?

## •నేటిధాత్రి కి అందుతున్న ప్రశంశలు.

- •అన్ని వర్గాల నుంచి పిర్యాదుల మేరకు నేటిధాత్రి వరుస కథనాలు ప్రచురించింది.
- •నేటిధాత్రి కథనాలపై పోలీస్ కేసు నమోదు చేయించిన ఉమా గౌరీ.
- •ఎలాగైనా నేటిధాత్రి ని వేదించాలని చూసిన ఉమా గౌరీ.
- •ఎడిటర్ ను జైలు పాలు చేస్తానని శపధం చేసిన ఉమా గౌరీ!
- •అక్షరాన్ని నిర్భందించడం అక్రమార్కుల తరం కాదని నిరూపించిన నేటిధాత్రి.
- •న్యాయ పోరాటానికి కూడా వెనుకాడని నేటిధాత్రి.
- •అన్యాయానికి గురుతున్న వారి పక్షాన అక్షర పోరాటమే కాదు, న్యాయ పోరాటం చేసిన నేటిధాత్రి.
- •ఉమా గౌరీ పై వేటుతో అక్షర విజయం సాధించిన నేటిధాత్రి.
- •సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలపై మరోసారి నేటిధాత్రిదే విజయం.

## •మీడియా రంగంలో అలుపెరుగని పోరాట పటిమ నేటిధాత్రి సొంతం.

## •అక్షర పోరాటానికి నేటిధాత్రి నిలువెత్తు నిదర్శనం.

హైదరాబాద్, నేటిధాత్రి:

నేటిధాత్రి అక్షర పోరాట ఖాతాలో మరో విజయం చేరింది. మేడ్చల్ జిల్లా డిఎంఅండ్ హెచ్ఓగా విధులు నిర్వర్తించిన ఉమాగౌరీపై ఎట్టకేలకు వేటు పడింది. శాఖాపరమైన చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఆమెను హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. దాంతో అటు ఉద్యోగ వర్గాలలోనూ, ఇటు ప్రైవేటు ఆసుపత్రులు, ఆర్ఎంపిలు సంబరాలు చేసుకుంటున్నారు. పెద్దఎత్తున నేటిధాత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. తమ పక్షాన నేటిధాత్రి చేసిన అక్షర పోరాటానికి అభినందనలు తెలియజేస్తున్నారు. ఉమాగౌరీ వల్ల వారు పడిన కష్టం అంతా ఇంతా కాదని అంటున్నారు. ఉమాగౌరీ వేధింపుల వల్ల ఆరోగ్య శాఖలో పనిచేస్తున్నా, అనారోగ్యాలపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను వేదించడమే లక్ష్యంగా ఆమె పని చేశారని, ఉద్యోగుల పట్ల ఆమె వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసింది. తోటి ఉద్యోగుల పట్ల ఆమె అమానుషంగా వ్యవహరించేదని అంటున్నారు. నేటిదాత్రి వల్ల తమ జీవితాలకు కొత్త వెలుగులు వచ్చాయని చెబుతున్నారు. ఇక ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా అంతే ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఆసుపత్రి మీద దాడి చేస్తుందో అని భయపడిపోయే వాళ్లమని, ఆమె చెప్పే కారణాలు విచిత్రంగా వుండేవని గుర్తు చేస్తున్నారు. పైగా ఆమె ఆపరేషన్లు జరిగే సమయంలో కూడా ఆసుపత్రులు సీజ్ చేసిన సంఘటలు వున్నాయని, కనీసం మానవత్వం కూడా చూపించేవారు కాదని అంటున్నారు. సాటి మహిళలకు ఆపరేషన్ జరిగే సమయంలో ఆసుపత్రుల మీద దాడి చేసి, సీజ్ చేసిన సందర్భాలున్నాయని అంటున్నారు. వాటిపై నేటిధాత్రి కథనాలు ప్రభుత్వ పెద్దలను ఆలోచింపజేశాయని అంటున్నారు. ఉమాగౌరీ మీద ఒక దశలో పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. నేటిదాత్రికి నిత్యం అనేక మంది ఫోన్లు చేసి తమ గోడును వెల్లబుచ్చుకునేవారు. దాంతో నేటిధాత్రి నిఘా టీం రంగంలోకి దిగింది. ఉమాగౌరీ నిజంగానే ఆసుపత్రులను, ఉద్యోగులను వేదిస్తున్నారా? అనే విషయాలను నేటిధాత్రి పరిశీలించడం జరిగింది. అప్పుడు నేటిదాత్రి వరుస కథనాలు ప్రచురించింది. ఎంత సేపు లంచాలు తప్ప వృత్తి నిర్వహణను ఆమె గాలికి వదిలేశారని తేలింది. మేడ్చల్, మల్కాజిగిరి విస్తీర్ణం పెద్దది. ఆ జిల్లాలో అనేక ప్రైవేటు ఆసుపత్రులున్నాయి. పైగా వైద్యఆరోగ్యశాఖలోనూ అనేక మంది ఉద్యోగులన్నారు. వారు క్షేత్ర స్థాయిలో ఎంత కష్టపడుతున్నా వారిని వేదించడమే ఉమాగౌరీ తన లక్ష్యమనుకున్నారు. ఉద్యోగులను అనేక రకాలుగా వేధించడం మొదలు పెట్టారు. ఇలాంటి నిజాల సమాహారంతో నేటిదాత్రి ఉద్యోగుల వ్యధలను వివరిస్తూ కూడా కథనాలు రాసింది. అటు ప్రైవేటు ఆసుపత్రుల నుంచి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. అలా కోట్లాది రూపాయలు కూడబెట్టినట్లు కూడా శాఖలో చర్చ వుంది. ఉమాగౌరీ అడినంత ఇవ్వకపోతే ఆసుపత్రులు సీజ్‌చేసేది. ఇక ప్రాథమిక చికిత్స కేంద్రాలు నిర్వహించుకునే ఆర్ఎంపిలను కూడా ఆమె విపరీతంగా వేదించేదని తెలిసింది. ఉమాగౌరీ మీద నేటిధాత్రిలో తొలి కథనం వచ్చిన వెంటనే ఎంతో మంది ఆర్ఎంపిలు నేటిధాత్రికి ఫోన్ చేసి వాస్తవ పరిస్థితులను వివరించారు. ఆర్ఎంపిల నుంచి బలవంతంగా లక్షలు వసూలు చేసినట్లు అనేక మంది చెప్పారు. ఆమె వేదింపులు తాళలేక కొంత మంది ఆర్ఎంపిలు ఆత్మహత్యలకు కూడా పాల్పడినట్లు కూడా ఆర్ఎంపిల సంఘం నాయకులు వివరించారు. అలా ఆమె వేధింపులను భరించలేక ఎంతో మంది ప్రాథమిక చికిత్స కేంద్రాలనుకూడా మూసేసుకొని కూలీ పనులు చేసుకుంటున్నారని కూడా వాళ్లు చెప్పడం జరిగింది. ఉమా గౌరీ భర్త సినిమాల నిర్మాణం కోసం పెద్దఎత్తున ఆసుపత్రుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసేది అనే ఆరోపణలు కూడా వున్నాయి. ఆ విషయాన్ని కూడా నేటిధాత్రి ప్రచురించడం జరిగింది. దాంతో ఆమె నేటిధాత్రి మీద కక్ష కట్టింది. ఎలాగైనా నేటిధాత్రిని వేధించాలని సర్వ ప్రయత్నాలు చేసింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమెదు చేసింది. అయినా నేటిధాత్రి వెరవలేదు. వెనుకడుగు వేయలేదు. ఎలాగైనా సరే నేటిధాత్రి ఎడిటర్ కట్టారాఘవేంద్రరావును అరెస్టు చేసి జైలు పాలు చేయాలని ప్రయత్నం చేసింది. ఒక రకంగా ఉమాగౌరీ శపథం చేసింది. అక్షరాన్ని నిర్భందించడం, బెదిరించడం అనేది అక్రమార్కుల తరం కాదని నేటిధాత్రి అనేక సార్లు నిరూపించింది. సమాజంలో అన్యాయాలు, అక్రమాలు ఎక్కడున్నా నేటిదాత్రి సహించదు. అందువల్ల వారిపై కథనాలు రాస్తే ఎంతోమంది కేసులు నమోదు చేశారు. అలా నేటిధాత్రిని వేధించాలని చూసిన వాళ్లెంతో మంది కటకటాలు చూసిన వారున్నారు. జైలు జీవితం అనుభవించిన వాళ్లు అనేక మంది వున్నారు. అక్రమార్కుల వేట అనేది నేటిదాత్రికి కొత్త కాదు. బెదిరింపులు అసలే కొత్త కాదు. ఎలాంటి బెదిరింపులకైనా సరే వెరవని అక్షర నిప్పు కణం నేటిధాత్రి. అన్యాయాలపై సందించే అక్షర గాండీవం నేటిధాత్రి. నేటిధాత్రి నలిపేయాలని ఎంతో మంది చూశారు. చూసిన వాళ్లలో చాల మంది జైలు పాలయ్యారు. నిప్పులాంటి నేటిధాత్రి అక్షర వాడి, వేడిని తట్టుకోలేకపోయారు. ఉమా గౌరీ విషయంలోనూ అదే జరిగింది. నేటిధాత్రిపై అన్యాయంగా కేసు నమోదు చేసి వేదించాలని చూసి ఉమాగౌరీకి తగిన శాస్తి జరిగింది. ఎందుకంటే అక్షర పోరాటంలోనే కాదు, న్యాయ పోరాటంలో కూడా నేటిధాత్రి నిజ ప్రయాణం అంతే ధైర్యంగా వుంటుంది. అందుకే ఉమాగౌరీ విషయంలోనూ నేటిధాత్రి వెనుకంజ వేయలేదు. అన్యాయమైపోతున్నవారి పక్షనా నేటిధాత్రి అక్షర పోరాటమే కాదు, న్యాయ పోరాటం చేసి విజయం సాదిస్తుందని మరోసారి నిరూపన అయ్యింది. ఎప్పుడైనా సరే అంతిమంగా న్యాయమే విజయాన్ని అందుకుంటుంది. అన్యాయం ఎప్పుడూ గెలవదు అని మరోసారి నేటిధాత్రి నిరూపించింది. సమాజంలో జరిగే అన్యాయాలపై అక్రమాలపై అలుపెరగని పోరాటం చేయడం నేటిధాత్రి నేర్చుకున్న అక్షర విద్య. అందుకే నేటిధాత్రి చేసే అక్షర పోరాటానికి అంత విలువ.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY



శుక్రవారం 10-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00

# హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ బిల్లుపై
# ప్రభుత్వ తొందరపాటు









చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- కర్ణాటక ఆమోదించిన బిల్లును నిలిపేసిన కేంద్రం
- బీఎన్ఎస్‌లో ఇందుకు సంబంధించిన చట్టాలుండటమే కారణం
- కర్ణాటక అనుభవాన్ని పరిగణలోకి తీసుకోని రేవంత్ ప్రభుత్వం
- సెలక్ట్ కమిటీ మార్పులు చేసినా రాష్ట్రపతి ఆమోదం కష్టం
- ఇది రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా అంశం
- కేంద్ర ప్రభుత్వ చట్టాలతో ముడిపడి వుండటం మరో కారణం
- బీఎన్ ఎస్ చట్టాల ప్రాధాన్యత తగ్గుతుంది

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీ 'హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు-2026'ను సమగ్ర పరిశీలన కోసం ప్రత్యేక సెలెక్ట్ కమిటీకి బదిలీ చేసింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చైర్మన్గా వ్యవహరించే ఈ 12 మంది సభ్యుల కమిటీ, రాబోయే వర్షాకాల సమావేశాల ముగింపు నాటికి నివేదిక సమర్పించాల్సి ఉంది. అయితే సెలక్ట్ కమిటీ ముందు ప్రధానం గా ఐదు సవాళ్లున్నాయి.

1. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) పౌరులకు భావప్రకటన స్వేచ్ఛను కల్పిస్తోంది. ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టే క్రమంలో సాధారణ పౌరుల, జర్నలిస్టుల, ప్రతిపక్షాల ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలగకుండా చట్టాన్ని రూపొందించడం కమిటీకి అతిపెద్ద సవాలుగా మారనుంది. 2. బిల్లులో 'ద్వేషపూరిత ప్రసంగం' అనే అంశానికి స్పష్టమైన, శాస్త్రీయమైన నిర్వచ నం లేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఏ ప్రసంగం ద్వేషపూరితమైనదో, ఏది సాధారణ రాజకీయ విమర్శో తేల్చడానికి కచ్చితమైన గీత గీయకపోతే, ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. 3. బిల్లులోని నిబంధనల ప్రకారం... డిజిటల్ కంటెంట్‌ను తొలగించడానికి లేదా బ్లాక్ చేయడానికి ఒక 'నిర్దేశిత అధికారికి' కోర్టు అనుమతి లేకుండానే నేరుగా అధికారాలు లభిస్తాయి. న్యాయపరమైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రభుత్వ యంత్రాంగం మితిమీరిన జోక్యం చేసుకునే ప్రమాదం ఉందని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 4. ఈ బిల్లు కింద నమోదయ్యే కేసులను 'కాగ్నిజబుల్' (వారెంట్ లేకుండా అరెస్ట్ చేసే వీలున్న) మరియు 'నాన్-బైలబుల్' (బెయిల్ రహిత) నేరాలుగా పేర్కొన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు చర్యల కోసం దీనిని ఆయుధంగా వాడుకోకుండా చట్టపరమైన రక్షణలు కల్పించడం కమిటీకి సవాలుగా మారింది. 5. ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు మొత్తం రాజకీయ పార్టీని బాధ్యులను చేసే కొన్ని వివాదాస్పద నిబంధనలపై సిపిఐ (సీపీఐ) లాంటి కాంగ్రెస్ మిత్రప క్షాలే అభ్యంతరం వ్యక్తం చేశాయి. వ్యక్తుల తప్పులకు సంస్థలను ఎలా శిక్షిస్తారనే సాంకేతిక లో పాన్ని సవరించాల్సి ఉంది. సోషల్ మీడియా యుగంలో సమాజ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సాగుతున్న ప్ర చారాలను అరికట్టడానికి ఇలాంటి చట్టం అవసరమేనని ప్రభుత్వం వాదిస్తోంది. అయితే, పాలకుల చేతిలో ఇది ప్రతిపక్షాల నోరు నొక్కే "నల్ల చట్టం"గా మారకుండా చూడాల్సిన బాధ్యత పొన్నం ప్రభాకర్ నేతఅత్వంలోని సెలెక్ట్ కమిటీపై ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ పార్టీల ప్రతినిధులతో కూడిన ఈ కమిటీ, రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా సమగ్రమైన నివేదికను రూపొందించినప్పుడే ఈ బిల్లుకు సార్థకత చేకూరుతుంది.

## బిల్లు నేపథ్యం

అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 'హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు-2026' వెనుక ఉన్న బలమైన నేపథ్యం, దానిని శాసనసభ ఆమోదించకుండా సెలెక్ట్ కమిటీకి బదిలీ చేయడానికి గల కారణాలను పరిశీలిద్దాం. ప్రస్తుత డిజిటల్ యుగంలో వాట్సాప్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో సమాజ శాంతికి విఘాతం కలిగించేలా, మతాల/కులాల మధ్య విద్వేషాలు రేకెత్తించేలా తప్పుడు ప్రచారాలు పెరిగిపోయాయి. భారత శిక్షాస్మఅతి (ప్రస్తుత భారతీయ న్యాయ సంహిత - బీఎన్ ఎస్), ఐటీ చట్టం (ఐటీ) లోని కొన్ని నిబంధనలు మారుతున్న టెక్నాలజీ, వ్యవస్థీకఅత ద్వేషపూరిత ప్రచారాలను అడ్డుకోవడానికి సరిపోవ డం లేదని ప్రభుత్వం భావించింది. పెట్టుబడులకు, పారిశ్రామిక వఅద్ధికి తెలంగాణ బ్రాండ్ ఇ మేజ్ దెబ్బతినకుండా ఉండాలంటే.. సమాజంలో మత సామరస్యాన్ని, శాంతిభద్రతలను కాపాడటం అవసరమని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కఠినమైన చట్టాన్ని 2026 మార్చి 29న అ సెంబ్లీలో ప్రవేశపెట్టింది. అయితే ఈ బిల్లులో చేర్చిన కొన్ని కఠినమైన క్లాజులు తీవ్ర చర్చకు దారితీసాయి. వీటి ప్రకారం ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తే 1 నుండి 7 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ.50,000 వరకు జరిమానా విధించవచ్చు. ఈ చట్టం కింద నమోదయ్యే కేసులను 'నాన్-బైలబుల్' (బెయిల్ రహిత) మరియు 'కాగ్నిజబుల్' (వారెంట్ లేకుండా అరెస్ట్ చేసే) నేరాలుగా మార్చారు. సాధారణ చట్టాల్లో నేరాన్ని పోలీసులు నిరూపించాలి. కానీ ఈ బిల్లు ప్రకారం, తానుతప్పు చేయలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత నిందితుడిపైనే ఉంటుంది. కోర్టు అనుమతి లే కుండానే డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ నుండి కంటెంట్‌ను తొలగించే అధికారాన్ని ప్రభుత్వ నియమిత అధికారికి ఇచ్చారు.

## సెలెక్ట్ కమిటీకి ఎందుకు?

2026 మార్చి 30న ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టగా.. పక్షపాత రహితంగా అన్ని రాజకీయ పార్టీల నుండి తీవ్ర వ్యతిరేకత, అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దాంతో స్పీకర్ దీనిని సమగ్ర సమీక్ష కోసం ప్రత్యేక సెలెక్ట్ కమిటీకి బదిలీ చేశారు. ఈ చట్టాన్ని అధికార పక్షం తమకు నచ్చని ప్రతిపక్ష నేతల నోరు నొక్కడానికి, రాజకీయ కక్షసాధింపు చర్యల కోసం వాడుకునే ప్రమాదం ఉందని బీజేపీ, బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ మిత్రపక్షమైన సిపిఐ (సీపీఐ) ఎ మ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ బిల్లును తీవ్రంగా తప్పుపట్టారు. "ఒక వ్యక్తి చేసిన ప్రసంగానికి.. ఆ మొత్తం రాజకీయ పార్టీని లేదా సంస్థను బాధ్యులను చేస్తూ" బిల్లులో ఉన్న నిబంధన ప్రజాస్వామ్య విరుద్ధమని, కాబట్టి బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వంపై చేసే విమర్శలను కూడా 'హేట్ స్పీచ్' కింద పరిగణించి అరెస్ట్ చేసే లసుగులు ఈ బిల్లులో ఉన్నాయని సభ్యులు వేలెత్తి చూపారు. కోర్టుల ప్రమేయం లేకుండానే కేవలం అధికారుల ఆదేశాలతో ఆన్‌లైన్ పోస్టులను బ్లాక్ చేయడం పౌర హక్కులను ఉల్లంఘించడమేనని మేధావులు, విపక్షాలు వాదించాయి. ఈ నేపథ్యంలో బిల్లులోని లోపాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న అసెంబ్లీ.. తొందరపడి చట్టం చేయడం కంటే, విస్తృత చర్చలు జరపడం మంచిదని భావించింది. అందుకే మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన అన్ని పార్టీల ప్రతినిధులతో (కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ) కూడిన 12-సభ్యుల సెలెక్ట్ కమిటీని ఏర్పాటు చేసి, వర్షాకాల సమావేశాల ముగింపులోగా సవరణలతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

## కర్ణాటక మాత్రమే...

భారతదేశంలో ప్రత్యేకంగా 'హేట్ స్పీచ్' నియంత్రణ కోసం విడిగా చట్టాన్ని తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రం కర్ణాటక మాత్రమే. తెలంగాణ ఈ తరహా చట్టాన్ని ప్రతిపాదించిన రెండవ రాష్ట్రం. 2025 డిసెంబర్‌లో కర్ణాటక అసెంబ్లీ దేశంలోనే మొదటిసారిగా 'కర్ణాటక హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు-2025'ను ఆమోదించింది. ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో, దీనిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పరిశీలన కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపారు. అయితే, ఇప్పటికే దేశంలో ఉన్న 'భారతీయ న్యాయ సంహిత (బీఎన్ ఎస్)-2023' లోని సెక్షన్లు దీనికి సరిపోతాయని, విడిగా రాష్ట్ర చట్టం వల్ల గందరగోళం ఏర్పడుతుందని పే ర్కొంటూ కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రస్తుతానికి నిలిపివేసింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకర్ణాటక నమూనాను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. తీవ్రవ్యతిరేకత రావడంతో ప్రస్తుతం ఇది సెలెక్ట్ కమిటీ పరిశీలనలో ఉంది. మిగతా ఏ రాష్ట్రంలోనూ 'హేట్ స్పీచ్' కోసం ప్రత్యేకంగా చట్టాలు లేవు. వారంతా కేంద్ర ప్రభుత్వ చట్టాలనే అమలు చేస్తున్నారు. మిగిలిన అన్ని రాష్ట్రాలు ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టడానికి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ ఎస్) లోని సెక్షన్ 153ఎ, 153బి, 295ఎ మరియు 505 వంటి నిబంధనలనుఉపయోగిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు (ముఖ్యంగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తెలంగాణ, మరికొన్ని రాష్ట్రాలు) విద్వేషాలు రేకెత్తించే తీవ్రమైన నిందితులపై ప్రివెంటివ్ డిటెన్షన్(పీడీ) చట్టాన్ని ప్రయోగిస్తున్నాయి.

## జాతీయపరమైన సవాళ్లు

క్రిమినల్ చట్టాలు (బీఎన్ ఎస్) దేశవ్యాప్తంగా అందరికీ ఒకేలా వర్తిస్తాయి. కానీ ఇలా రాష్ట్రాలు విడివిడిగా 'హేట్ స్పీచ్' చట్టాలు చేయడం వల్ల దేశంలో భావప్రకటన స్వేచ్ఛపై ప్రాంతాల వారీగా భిన్నమైన ఆంక్షలు అమలయ్యే ప్రమాదం ఉందనేది న్యాయ నిపుణుల వాదన. దేశంలోద్వేషపూరిత ప్రసంగాలు పెరుగుతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ప్రతి చిన్న రాజకీయ విమర్శను 'హేట్ స్పీచ్' పరిధిలోకి తెచ్చి పౌర హక్కులను కాలరాయవద్దని ఇటీవల హెచ్చరించింది. "కర్ణాటక బిల్లును కేంద్రం పక్కన పెట్టడం, తెలంగాణ బిల్లు సెలెక్ట్ కమిటీకి వెళ్లడం చూస్తుంటే.. ద్వేషాన్ని అరికట్టాలనే సత్సంకల్పం ఉన్నప్పటికీ, చట్టంలో ఉండే లసుగులు మరియు రాజకీయ దుర్వినియోగ భయాలే ఇలాంటి ప్రత్యేక బిల్లుల అమలుకు ప్రధాన అడ్డంకులుగా మారుతున్నాయని విశ్లేషించవచ్చు".

## ప్రభుత్వ తొందరపాటు చర్య

తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక బిల్లులోని వైఫల్యాలను, దానిని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడానికి ప్రధాన కారణంఈ రెండు రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకే విధమైన పంథాను అనుసరించడమే. కర్ణాటక నమూనాను పూర్తిగా అధ్యయనం చేయకుండానే, కేవలం ఆ బిల్లులోని ముసాయిదాను యథాతథంగా కాపీ చేయడం వల్లే తెలంగాణ బిల్లు కూడా ప్రస్తుతం వివాదాల్లో చిక్కుకుంది. 2025 డిసెంబర్‌లో కర్ణాటక అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించిన వెంటనే, సీఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణలో ఇలాంటి చట్టాన్ని తీసుకొస్తామని ప్రకటించారు. కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పటికీ, లీగల్ సెల్ హెచ్చరికలను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదు. కర్ణాటక బిల్లు ఏ రాజ్యాంగపరమైన సమస్యల వల్ల (ఆర్టికల్ 14, 19, 21 ఉల్లంఘనలు) ఆగిపోయిందో.. ఆ లోపాలను సరిదిద్దకుండానే తెలంగాణ ప్రభుత్వం దాదాపు అవే నిబంధనలు, అవే శిక్షలతో కూడిన ముసాయిదాను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. కర్ణాటక బిల్లును కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ ఏ) నిలిపివేయడానికి ముఖ్య కారణంఇప్పటికే దేశంలో అమల్లోకి వచ్చిన 'భారతీయ న్యాయ సంహిత (బీఎన్ ఎస్)-2023' లో విద్వేష ప్రసంగాలను అడ్డుకునేందుకు తగిన నిబంధనలు ఉండటమే. రాష్ట్రాలు విడిగా ఇరుకైన చట్టాలు చేస్తే దేశంలో న్యాయ ఏకరూపత దెబ్బతింటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ సాంకేతిక అంశాన్ని తెలంగాణ యంత్రాంగం బిల్లును డ్రాఫ్ట్ చేసే సమయంలో ముందే ఊహించలేకపోయింది. బిల్లు ఆమోదం పొందితే ఐటీ చ ట్టం మరియు పౌర హక్కులకు భంగం కలుగుతుందని ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ (ఐఎఫ్ ఎఫ్) వంటి స్వచ్ఛంద సంస్థలు ముందే హెచ్చరించాయి. కోర్టుల ప్రమేయం లేకుండా డిజిటల్ కంటెంట్‌ను తొలగించే అధికారం కర్ణాటక బిల్లులో తీవ్ర విమర్శకు గురైంది. అదే తప్పును తె లంగాణ ప్రభుత్వం కూడా పునరావఅతం చేసింది. కర్ణాటక బిల్లుకు పట్టిన గతే తెలంగాణ బిల్లు కు కూడా పడుతుందని విపక్షాలు (బీజేపీ, బీఆర్ ఎస్, ఏఐఎంఐఎం,మిత్రపక్షం సీపీఐ) అసెంబ్లీలో గట్టిగా నిలదీశాయి.ఒకవేళ ప్రభుత్వం మొండిగా ఈ బిల్లును సభలో ఆమోదించుకున్నా.. రేపు గవర్నర్ లేదా కేంద్ర ప్రభుత్వం (రాష్ట్రపతి పరిశీలన పేరుతో) దీనిని నిలిపివేయడం ఖాయమని ప్రభుత్వం ఆలస్యంగా గ్రహించింది. అందుకే, కర్ణాటక చట్టంలాగా ఇది పూర్తిగా అభాసుపాలు కాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే.. అసెంబ్లీ స్పీకర్ దీనిని హుటాహుటిన పొన్నం ప్రభాకర్ నేతఅత్వంలోని సెలెక్ట్ కమిటీకి పంపి, కేంద్ర చట్టాలకు లోబడి ఉండేలా సవరణలు చేయాలని నిర్ణయించారు.

## గవర్నర్ లేదా రాష్ట్రపతి ఆమెదం సులభం కాదు

సెలెక్ట్ కమిటీ ఈ బిల్లులో ఎన్ని మార్పులు చేసినప్పటికీ, దీనికి గవర్నర్ లేదా భారత రాష్ట్రపతి ఆమోదం లభించడం అంత సులభం కాదు. సాంకేతిక, రాజ్యాంగపరమైన లసుగుల వల్ల ఈ బిల్లు భవిష్యత్తులో కూడా నిలిచిపోయే అవకాశాలే ఎక్కువ. హేట్ స్పీచ్, క్రిమినల్ శిక్షలు అనేవి రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా పరిధిలోకి వస్తాయి. ఉమ్మడి జాబితాలోని అంశాలపై కేం ద్ర చట్టం (బీఎన్ ఎస్-2023) ఇప్పటికే అమల్లో ఉన్నందున, దానికి వ్యతిరేకంగా లేదా అద నంగా రాష్ట్రం చేసే ఏ చట్టానికైనా గవర్నర్ నేరుగా సంతకం చేయలేరు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 254(2) ప్రకారం, గవర్నర్ ఈ బిల్లును తప్పనిసరిగా రాష్ట్రపతి పరిశీలన కోసం ఢిల్లీకి పంపాల్సి ఉంటుంది. తెలంగాణ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపినా, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సుల ఆధారంగానే రాష్ట్రపతి నిర్ణయం ఉంటుంది. ఇక్కడ కేంద్రం అభ్యంతరాలు చెప్పడానికి బలమైన కారణాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే దేశవ్యాప్తంగా ఒకే రకమైన క్రిమినల్ చట్టాల (భారతీయ న్యాయ సంహిత-బీఎన్ ఎస్) ను తెచ్చింది. విడిగా రాష్ట్రాలు తమ సొంత చట్టాలు చేసుకుంటూ పోతే కేంద్ర చట్టాల ప్రాధాన్యత దెబ్బతింటుందని హోం శాఖ భావిస్తుంది. తెలంగాణ బిల్లుకు మాతఅక అయిన కర్ణాటక హేట్ స్పీచ్ బిల్లును కూడా కేంద్రం ఇదే కారణంతో పక్కన పెట్టింది. తెలంగాణ సెలెక్ట్ కమిటీ శిక్షల తీవ్రతను తగ్గించినప్పటికీ, "ప్రత్యేక రాష్ట్ర చట్టం ఎందుకు?" అనే కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక ప్రశ్నకు సమాధానం దొరకదు. సెలెక్ట్ కమిటీ మార్పులు చేసినా.. ఆన్‌లైన్ కంటెంట్ బ్లాకింగ్, భావప్రకటన స్వేచ్ఛ (అధికరణ- 19) మరియు జీవించే హక్కు (అధికరణ-21) లపై ఆంక్షలు పూర్తిగా తొలగిపోవు. పౌర హక్కులకు భంగం కలిగించే చట్టాలకు రాష్ట్రపతి భవన్ అంత సులభంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వదు.

## సెలక్ట్ కమిటీ మార్పుల వల్ల ఏమిటి ప్రయోజనం?

గవర్నర్ లేదా రాష్ట్రపతి ఆమోదం కష్టమే అయినప్పుడు సెలక్ట్ కమిటీ ఎందుకు మార్పులు చే స్తోంది అనే ప్రశ్న రావడం సహజమే. ఒకవేళ భవిష్యత్తులో ఈ బిల్లు కోర్టుల ముందుకు వెళ్తే, "మేము తొందరపడి చట్టం చేయలేదు.. అన్ని పార్టీల కమిటీ (సెలక్ట్ కమిటీ) సమగ్రంగా చర్చించి, మార్పులు చేసిన తర్వాతే అసెంబ్లీ ఆమోదించింది" అని కోర్టుకు చెప్పుకోవడానికి ప్రభుత్వానికి ఈ కమిటీ నివేదిక ఒక లీగల్ షీల్డ్ (రక్షణ కవచం) లాగా ఉపయోగపడుతుంది. "సెలక్ట్ కమిటీ బిల్లును ఎంతగా ప్రక్షాళన చేసినా, ఇది ఉమ్మడి జాబితా,కేంద్ర చట్టాలతో ముడిపడి ఉన్న అంశం కాబట్టి ఆఖరి నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిదే. కర్ణాటక బిల్లు తరహాలోనే తెలంగాణ హేట్ స్పీచ్ బిల్లు కూడా అసెంబ్లీ దాటినా.. రాజ్‌భవన్, రాష్ట్రపతి భవన్ల చుట్టూ సుదీర్ఘకాలం నలిగే అవ కాశాలే స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిర్భయమైన వార్తల నిజరూపం

22 ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 10-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00






నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

శుక్రవారం 10-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00




# 3 ట్రిలియన్ తెలంగాణే లక్ష్యం



- దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
- తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలింపు









## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ : సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు
- ఇండియాస్ నెక్స్ట్-జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి :

2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్నె క్స్ట్-జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీని నెలకొల్పామని తెలిపారు. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకు వస్తున్నారని చెప్పారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని, బ్లూ కాలర్ ఉద్యోగుల్లో కొత్త నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు

12 లో



# వైసీపీ పాలనతో ప్రజలకు తప్పని ఇక్కట్లు



- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భయాందోళనలు
- అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేశాం
- దళారులతో పనిలేకుండా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
- కులమత విద్వేషాలు రగిలించే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలి
- బనగానపల్లె సభలో సీఎం చంద్రబాబు నాయుడు

నంద్యాల, నేటిధాత్రి:

గత వైసీపీ పాలకుల నిర్ణయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల్లో భయాందోళనలు సృష్టించిందని విమర్శించారు. మాట వినని వారి భూములను 22ఏ జాబితాలో చేర్చారని వ్యాఖ్యానించారు. బనగానపల్లెలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆస్తిపై ప్రజలకే హక్కు ఉండాలని స్పష్టం చేసిన సీఎం.. భూమి ప్రజలదైతే పట్టా పుస్తకాలపై, భూమి సరిహద్దు రాళ్లపై గత ప్రభుత్వం తమ ఫొటోలు, పేర్లు ముద్రించడం సరైంది కాదన్నారు. ఫొటోల పిచ్చి పరాకాష్ఠకు చేరిందని విమర్శించారు.

12 లో

# రాజ్యసభ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గా "వద్దిరాజు" నియామకం



"నేటిధాత్రి" హైదరాబాద్:

రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా వద్దిరాజు రవిచంద్ర నియమితులైన సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర. రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు రాసిన లేఖను కేసీఆర్ ఎంపీ వద్దిరాజుకు అందజేశారు. తనను రాజ్యసభ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా నియమించినందుకు పార్టీ అధినేత కేసీఆర్ కి వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఎంపీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు గ్రీన్ సిగ్నల్

రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్, నేటిధాత్రి :

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు

12 లో

## కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే





- కళాకారులతో మాట్లాడినప్పుడు వారి ఆరోగ్య సమస్యలు గుర్తించా
- అందుకే వారి ఆరోగ్యం కోసం ఉచిత వైద్య చికిత్స ఏర్పాటు చేశా
- ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

అమరావతి, నేటిధాత్రి:

సంప్రదాయ కళలను పరిరక్షించడం అంటే వాటిని ప్రోత్సహించడం మాత్రమే కాదని, వాటిని జీవనాధారంగా చేసుకున్న కళాకారుల ఆరోగ్యం, సంక్షేమాన్ని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

12 లో

# వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నాం

## రెండున్నరేళ్లలోనే రూ.35 వేల కోట్లు రైతులకు అందజేశాం



- రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాం
- బీఆర్ఎస్ పాలనలో క్రాప్ డ్యామేజ్‌కు కేసీఆర్ ఒక్క పైసా ఇవ్వలేదు
- ఖమ్మం పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, నేటిధాత్రి:

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్‌రోడ్డులో రైతు

12 లో

# నకిలీ విత్తనాల మాఫియా..!





- ఉమ్మడి వరంగల్ జిల్లాలో జోరుగా నకిలీ విత్తనాల దందా.?
- నకిలీ విత్తనాలతో నష్టేట మునుగుతున్న రైతులు.
- నకిలీ విత్తనదారుల పై ప్రభుత్వ నిఘా కరువు.
- చోద్యం చూస్తున్న అధికారులు.. రైతు సంఘ నేతలు.
- మామూళ్ల మత్తులో.. వ్యవసాయ శాఖ అధికారులు.
- పంటలు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతులు?

## రైతుల జీవితాలతో చెలగాటం ఎవరి అండతో?

- నకిలీ విత్తనాలపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలు శూన్యం.?
- రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారులు.
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాల దందా.
- నకిలీ విత్తనాలు రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

"నేటిధాత్రి",వరంగల్, డెస్క్.

అధిక దిగుబడి వస్తుందనే ఆశతో కొనుగోలు చేసిన విత్తనాలు మొలకెత్తకపోవడం, మొలకెత్తినా ఆశించిన దిగుబడి రాకపోవడంతో పలువురు రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నట్లు వాపోతున్నారు.

రైతుల ఆరోపణల ప్రకారం, కొందరు వ్యాపారులు నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలను అసలు కంపెనీల పేర్లతో విక్రయిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారని చెబుతున్నారు. అయితే ఇలాంటి ఆరోపణలపై సంబంధిత శాఖల నుంచి సమర్థవంతమైన తనిఖీలు, కఠిన చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో, నకిలీ విత్తనాల వ్యవహారంలో రాజకీయ నాయకుల నుంచి కొందరు రైతు సంఘాల నాయకుల వరకు పలువురి పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక ఆధారాలు బయటకు రాలేదు. అయినప్పటికీ, రైతులు మాత్రం పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు.

వ్యవసాయ శాఖ అధికారుల పనితీరుపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సీజన్ ప్రారంభానికి ముందే విత్తనాల నాణ్యతపై విస్తృత తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా, అవి ఎంతవరకు జరుగుతున్నాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తక్కువగా ఉన్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ఇప్పటికే పంట నష్టాలతో అప్పుల పాలవుతున్న రైతులకు నకిలీ విత్తనాలు మరింత భారంగా మారుతున్నాయని రైతు సంఘాలు చెబుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, పంటల వైఫల్యంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలను ప్రస్తావిస్తూ, ఈ అంశాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరుతున్నారు. అయితే ప్రతి ఆత్మహత్యకు నకిలీ విత్తనాలే కారణమని నిర్ధారించే అధికారిక సమాచారం అందుబాటులో లేదు.

### రైతులు కోరుతున్న చర్యలు:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాలపై ప్రత్యేక దర్యాప్తు. అనుమానాస్పద విత్తనాల నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలు. దోషులుగా తేలిన వ్యాపారుల లైసెన్సుల రద్దు, క్రిమినల్ కేసులు. నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం.

వ్యవసాయ శాఖ పనితీరుపై స్వతంత్ర విచారణ.

ప్రశ్నలు మాత్రం మిగిలే ఉన్నాయి... నకిలీ విత్తనాల దందా వెనుక నిజంగా ఎవరు ఉన్నారు? తనిఖీలు ఎందుకు ఫలించడం లేదు? రైతుల కన్నీళ్లకు బాధ్యత ఎవరు వహిస్తారు? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ పారదర్శకంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# బీఆర్ఎస్ ఖాతాలోని రూ.1,400 కోట్లు పంచాలి

- అమరుల కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం, నేటిధాత్రి:

బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్

12 లో

# రాయితీ ధరపై నాణ్యమైన విత్తనాలు అందుబాటులో

**పరకాల క్లస్టర్ ఏఈఓ శరత్....**



**పరకాల, నేటిధాత్రి:** రాయితీ ధరపై నాణ్యమైన కంది(రెడ్‌గ్రామ్), మొక్కజొన్న(మైజ్)విత్తనాలు పరకాల రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయని పరకాల వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)శరత్ తెలిపారు.కంది సాగు చేయాలనుకునే ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే పరకాల రైతు వేదికకు వచ్చి విత్తనాలను పొందాలని ఆయన కోరారు.నాణ్యమైన విత్తనాలతో దిగుబడులు మెరుగుపడే అవకాశం ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా విత్తనాలు తీసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు పరకాల ఏఈఓ కార్యాలయాన్ని లేదా 9281039572 నంబర్‌ను సంప్రదించాలని ఏఈఓ శరత్ కోరారు.

# శంషాబాద్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం



**బస్ స్టాప్‌లోకి దూసుకెళ్లిన బొలెరో.. ముగ్గురు మహిళల దుర్మరణం**

**రాజేంద్రనగర్, నేటిధాత్రి:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని శాతంరాయి గ్రామం వద్ద గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్ స్టాప్‌లో బస్సు కోసం వేచి చూస్తున్న మహిళలపై మిర్చి లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి దూసుకెళ్లడంతో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, ముందు వెళు్తున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో బొలెరో ఒక్కసారిగా స్కిడ్ అయి రోడ్డు





పక్కనే ఉన్న బస్ స్టాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వాహనం కింద నలిగిపోయిన ముగ్గురు మహిళలు తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో శాతంరాయి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకోగా, ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.సమాచారం అందుకున్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్జీఐఏ) పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించే ఏర్పాట్లు చేయడంతో పాటు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు, ఇతర పూర్తి సమాచారం అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# వనపర్తి లో రోడ్ల విస్తరణ పూర్తి చేయాలి



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో కర్నూల్ రోడ్డు లో కొత్త బస్టాండ్ దగ్గర దగ్గర రోడ్డు చిన్నగా ఉండటం వల్ల బస్టాండ్ లో నుండి పెబ్బేరు గద్వాల్ వెళ్లే బస్సులు మలుపు తిరగడానికి డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో మార్నింగ్ వాకింగ్ లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వివేకానంద చౌరస్తా నుండి రామాలయం వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు .అప్పట్లో వనపర్తి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎస్ ఎల్ ఎన్ రమేష్ రోడ్ల విస్తరణకు సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డికి అభిమానులకు హామీ ఇచ్చారు .అప్పట్లో ఎస్ ఎల్ రమేష్ ఇంకా ఇద్దరికీ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి రోడ్ల విస్తరణకు సహకరిస్తున్నందుకు రామాలయం దగ్గర శాలువాతో సన్మానం చేసినట్లు పత్రికలలో వార్తలు రాయి శీచుకున్నారు అదేవిధంగా పానగల్ రోడ్డులో రోడ్ల విస్తరణలో కొందరు తమ ఆస్తులను స్వచ్ఛందంగా కూల గొట్టుకున్న ఇంతవరకు డబుల్ బెడ్ రూములు గాని నష్టపరిహారం కానీ ఇవ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు పాన్ గల్ రోడ్డు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మలుపు దగ్గర రోడ్డు చిన్నగా ఉండటం వల్ల కొల్లాపూర్ బస్ లు వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు కనబడము లేదని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలంటున్నారు .ఏది ఏమైనా వనపర్తి లో మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులు వివేకానంద చౌరస్తా రాజావారి బంగ్లా పాలిటెక్నిక్ కళాశాల దగ్గర కర్నూల్ రోడ్డులో కొత్త కోట రోడ్లు విస్తరణ చేయలేదు కొత్త బస్టాండ్ ఎదురుగా గతంలో కారు చిన్న రేకుల షెడ్డులోకి వెళ్లడంతో కారులో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్ మున్సిపల్ కమిషనర్ ఆర్ అండ్ బి అధికారులు స్పందించి విధి విధానాలు రూపొందించి పెండింగులో ఉన్న రోడ్ల విస్తరణ పనులు చే యి శీచాలని ప్రజలు కోరుతున్నారు

# మొగుళ్లపల్లిలో NH విస్తరణ పనుల్లో టిప్పర్ల అతివేగం ప్రజలు ఆందోళన

**స్థానికుడునీరటి మహేందర్ ముదిరాజ్.....**






**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం గుండా వెళ్తున్న జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రజలకు ప్రాణసంకటంగా మారాయి. రోడ్డు విస్తరణ పనుల కోసం వస్తున్న టిప్పర్ లారీలు మూల మలుపుల వద్ద అతివేగంగా దూసుకుపోతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డు పని జరుగుతున్న ప్రాంతంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు లేకపోవడంతో ఇప్పటికే పలు చిన్నపాటి ప్రమాదాలు జరిగాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఆగ్రహం......** "రోజూ స్కూల్ పిల్లలు, రైతులు, ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డునే వాడుతారు. టిప్పర్లు గంటకు 60-70 కిలోమీటర్ల వేగంతో మలుపులు తిరుగుతున్నాయి. ఎన్నిసార్లు చెప్పినా నేషనల్ హైవే అధికారులు పట్టించుకోవడం లేదు" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో రిఫ్లెక్టర్లు, లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.

**డిమాండ్లు.....** ప్రజలు తక్షణమే ప్రతి మూల మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు, "రోడ్డు పని జరుగుతోంది" అనే హెచ్చరిక బోర్డులు, రాత్రిపూట లైటింగ్ మరియు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. NHAI అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రజల ప్రాణాలను కాపాడాలని మొగుళ్లపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# అరుణాచలం ప్రత్యేక టూర్ విజయవంతం చేసిన డ్రైవర్లకు ఘన సన్మానం



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన అరుణాచలం ప్రత్యేక ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీని సురక్షితంగా, విజయవంతంగా పూర్తి చేసిన డిపో డ్రైవర్లు అశోక్ రెడ్డి, తిరుపతిలను డిపో మేనేజర్ ఎం. సరస్వతి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాత్ర నుండి తీసుకొచ్చిన తీర్థ ప్రసాదాన్ని డ్రైవర్లు డిపో మేనేజర్ సరస్వతికి అందజేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ, నర్సంపేట డిపో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీలను నర్సంపేట ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకుని సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించాలని కోరారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో డ్రైవర్లు,కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ ప్రారంభం

**ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా మీ సేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్....**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా మీ సేవ కేంద్రాల ద్వారానేయూరియా బుక్ చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ యూరియా అందుబాటును మరింత సులభతరం చేయటం కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పారదర్శకతను పెంపొందిస్తూ, సకాలంలో యూరియా పంపిణీ చేయటం కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ యూరియా బుకింగ్ సేవను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. వారు తెలిపారుఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతులు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించి, ఆపరేటర్ సహాయంతో యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల, శ్రీధర్ బాబు నేతృత్వంలో పనిచేస్తున్న మీసేవ, వ్యవసాయశాఖతో కలిసి ఈ కొత్త తీసుకురావడం జరిగిందిరైతు తన పట్టాదారు పాస్ బుక్ పిపిబి సంబత్తో సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించాలి.మీ సేవ ఆపరేటర్ రైతు వివదాలను సేకరించి, సాగు విస్తీర్ణం పంట వివరాలను నమోదు చేస్తారు.రైతు ఎంపిక చేసిన ఎరువుల డీలర్ వద్ద అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక్ చేస్తారు.రైతు నమోదిత మొబైల్ నంబరు పంపిన ఓటిపిని ధృవీకరించిన తర్వాత వెంటనే బుకింగ్ ఐడి జారీ చేయబడుతుంది.మీ సేవ ద్వారా పొందిన బుకింగ్ ఐడి బుకింగ్ చేసిన తేదీని మినహాయించి 48 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది.బుకింగ్ గడువు ముగిసేలోపు రైతులు ఎంపిక చేసేన ఎరువుల డిలరను సంప్రదించి యూరియాను కొనుగోలు చేయాలి.సబ్సిడీ యూరియా బుకింగ్ అధికారిక ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా మీ సేవ కేంద్రాల ద్వారానే చేయాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి సూచించారుఓటిపి అందుకోవడానికి రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్ యాక్టివ్ ఉండేలా చూసుకోవాలి. కేవలం పదిరూపాయల నామమాత్రమ సేవా రుసుముతో మీసేవ ద్వారా రైతులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.రైతులకు ఏదైనా సహాయం కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ మండల వ్యవసాయ అధికారి ఎంఏఓ లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. అని అన్నారుఈ సౌకర్యాన్ని జిల్లాలోని రైతులందరూ వినియోగించుకొని, సబ్సిడీ యూరియాను అధికారిక బుకింగ్ విధానం ద్వారా పొందాలని వ్యవసాయశాఖ విజజప్టి చేస్తుందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బాబురావు ఒక ప్రకటనలు తెలిపారు

# రాష్ట్రస్థాయి ఆట్యా పాట్యా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలులి



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా ఆట్యా--పాట్యా అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ స్టేడియం నర్సంపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్--14 ఆట్యా--పాట్యా క్రీడా ఎంపికల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గీతాంజలి డీజీ స్కూల్ విద్యార్థులు కొండ రితిక్ చంద్, ఇల్లందుల ధనుష్‌లను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచేలా పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డీజీ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ సింహాద్రి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్, వర్స అఖిల, రజిని కుమార్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో కరువు బారిన రైతులు.....రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శలు...**



**నర్సంపేట, నేటిధాత్రి:** రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతతో నేడు ఉమ్మడి వరంగల్ జిల్లా కరువు పరిస్థితులు ఎదుర్కొంటున్నది.దేవాదుల సాగునీటి ప్రాజెక్టు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. వరంగల్ జిల్లా కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాకుండా మోసాలే మిగిలాయని విమర్శించారు.లెనినో ప్రభావం ఉంటుందని ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్టు ఫేజ్--1, ఫేజ్--2, ఫేజ్--3 పనులను పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందించామని, భూగర్భ జలాలు కూడా పుష్కలంగా ఉండేవని పేర్కొన్నారు.దేవాదుల ప్రాజెక్టులో ఫేజ్--1లో రెండు, ఫేజ్--2లో రెండు, ఫేజ్--3లో ఆరు మోటార్లు కలిపి మొత్తం 10 మోటార్లను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సరైన సాంకేతిక ప్రణాళిక లేకుండా, ఇంజినీర్లు, నిపుణులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మోటార్లను ప్రారంభించడంతో విద్యుత్ సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నట్లు ఆరోపించారు.ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమవుతున్నాయని, ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం నార్లు వేసుకునే పరిస్థితి లేకపోవడంతో పాటు పత్తి పంటకు కూడా నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించి రైతులకు సాగునీరు అందించాలని అధికార పార్టీ ప్రజాప్రతినిధులే సూచిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరువు పరిస్థితులు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం దురదృష్టకరమని పెద్ది విమర్శించారు.లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే దేవాదుల ప్రాజెక్టు మోటార్లను హడావుడిగా ప్రారంభించడం వల్ల అవి దెబ్బతిని భవిష్యత్తులో పనికిరాకుండా మారే ప్రమాదం ఉందన్నారు. రైతులకు సాగునీరు అందించకుండా ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులకు, రైతులకు జరిగే పంట నష్టానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి

**ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్....**



**పరకాల, నేటిధాత్రి:** రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేయాలని,ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని,అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. అలాగే విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ పంపిణీ కాని యూనిఫాంలు,పాఠ్యపుస్తకాలను తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం,విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం కోసం నిర్వహిస్తున్న ఈ బంద్‌కు విద్యార్థులు,తల్లిదండ్రులు,ప్రజలు,ప్రజాసంఘాలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

# పరకాలలో ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవం



**పరకాల, నేటిధాత్రి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం పరకాల పట్టణంలోని శక్తి స్థల్‌లో ఘనంగా నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన అనంతరం ఏబీవీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నక్సలైట్ల చేతిలో అమరుడైన ఏబీవీపీ నాయకుడు దగ్గు వెంకన్నకు ఘనంగా నివాళులర్పించారు.ఏబీవీపీ పూర్వ నాయకుడు గండ్ర శ్రీనివాస్ రెడ్డి,నగర కార్యదర్శి పాలకురి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జాతీయ భావన,సేవా దృక్పథాన్ని పెంపొందించడమే ఏబీవీపీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయి,మనోజ్,రాకేష్,మాజీ నాయకులు గాజుల నిరంజన్,ఎర్రం రామన్న,మారేడుగొండ భాస్కరాచారి,మిడిదొడ్డి నరేష్,పాలకుర్తి ప్రతాప్,వెంకన్న,పావుశెట్టి శ్రీనివాస్,సంగా పురుషోత్తం,కానుగుల గోపీనాథ్,ఎస్.వి.నగేష్,మార్త రాజభద్రయ్య,కుంట మల్ల గణేష్,కాగితపు చంద్రమోహన్,తాడిశెట్టి రజినీకాంత్,గుండు శివ,కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** షాన్‌పూర్ నగర్ ప్రధాన రహదారిలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. అమ్మవారి దయ ఉంటే మనకు అన్నీ ఉన్నట్లేనని, ఆ జగన్మాత కృపాకటాక్షాలు, ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, నాయకులు బట్ట బాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మదన్ గౌడ్, సదానందం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, రాజు, వెంకన్న, నాయకులు కొండకల్ల శ్రీనివాస్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, షేక్ సాజిద్ తదితర భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు భూమి పూజ.....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్లకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంకిడిపల్లె గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ మంజూరు చేసినటువంటి. MGNRGES. 20 లక్షల నిధ్రతో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని. నిధులతో గ్రామంలో సిసి రోడ్లకు గ్రామ సర్పంచ్ రాగుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పండు ప్రదర్శించడం జరిగిందని. తెలియజేస్తూ. కేంద్ర సహాయ.మంత్రి. బండి సంజయ్ గ్రామ పర్యటన సందర్భంగా. గ్రామంలో అభివృద్ధి పనుల గురించి వివరించగా వెంటనే స్పందించి. గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని. ఇందుకుగాను కేంద్ర మంత్రి బండి సంజయ్ కి. గ్రామ ప్రజలు అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. అంకిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ రాగుల రాజిరెడ్డి. వార్డు సభ్యులు చింతల రవి. సుంకపాక శరత్.. పోచంపల్లి పోచయ్య. మహంకాళి అంజి. పాకాల లింగం. అబ్బో శ్రీనివాస్ రెడ్డి. చింతల పుల్లయ్య. గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పసుపు జెండా సేవకుడి 44 ఏళ్ల రాజకీయ ప్రస్థానం

**నాలుగు దశాబ్దాలుగా ఒకే పార్టీతో అనుబంధం... నేటికీ అదే నిబద్ధత....టీడీపీపై విశ్వాసానికి నిదర్శనంగా ఇంటిపై రెపరెపలాడుతున్న పసుపు జెండా....**



**పరకాల, నేటిధాత్రి:** రాజకీయాల్లో పార్టీలు మారడం,పదవులను బట్టి జెండాలు మార్చడం సాధారణంగా కనిపిస్తున్న ఈ కాలంలో,నాలుగు దశాబ్దాలకు పైగా ఒకే రాజకీయ పార్టీతో అనుబంధాన్ని కొనసాగిస్తూ తనదైన గుర్తింపును సంపాదించుకున్న నాయకుడు పరకాల పట్టణ టీడీపీ అధ్యక్షుడు చిరురాల రామన్న. 1953లో జన్మించిన ఆయన ప్రస్తుతం 72 ఏళ్ల వయస్సులోనూ అదే ఉత్సాహం,అదే నిబద్ధతతో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన సమయంలోనే పార్టీలో చేరిన చిరురాల రామన్న, అప్పటి నుంచి నేటి వరకు పార్టీతో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.రాజకీయ పరిస్థితులు ఎన్నిసార్లు మారినా,అధికారాలు వచ్చినా ప్రతికూల పరిస్థితులు ఎదురైనా పార్టీపై తన విశ్వాసాన్ని చెక్కుచెదరనివ్వకుండా కార్యకర్తగా,నాయకుడిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ వస్తున్నారు.సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం క్రమంగా మండల ప్రధాన కార్యదర్శి,జిల్లా కార్యదర్శి,టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటి కీలక బాధ్యతల వరకు చేరుకుంది.ప్రస్తుతం పరకాల పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ,కార్యకర్తల సమన్వయం,సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.పార్టీ నిర్వహించే సమావేశాలు,సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు,వినతిపత్రాల సమర్పణ,జయంతులు,వర్ధంతులు,ప్రజా





సమస్యలకు సంబంధించిన కార్యక్రమాలు ఏది జరిగినా ముందుండి పాల్గొంటున్నారు.కొత్త సభ్యులను పార్టీలోకి ఆహ్వానించడం,కార్యకర్తలను ప్రోత్సహించడం,యువతను పార్టీ కార్యకలాపాల్లో భాగస్వాములను చేయడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు.పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవంతో కొత్త కార్యకర్తలకు మార్గనిర్దేశం చేస్తూ,పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నారు.క్రమశిక్షణతో వ్యవహరించడం,అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించడం ద్వారా స్థానికంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు.

**పార్టీపై అభిమానానికి ప్రతీకగా పసుపు జెండా....** చిరురాల రామన్న నివాసంపై నేటికీ రెపరెపలాడుతున్న పసుపు జెండా ఆయన పార్టీపై ఉన్న విశ్వాసానికి,అంకితభావానికి ప్రతీకగా నిలుస్తోంది. కాలం మారినా,రాజకీయ పరిస్థితులు మారినా,ఆ జెండా మాత్రం అదే గౌరవంతో ఎగురుతుండటం ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణానికి సాక్ష్యంగా నిలుస్తోంది.నాలుగు దశాబ్దాలకుపైగా ఆయన ఇంటిపై ఎగురుతున్న పసుపు జెండా పార్టీతో ఆయనకున్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తోంది.రాజకీయ జీవితంలో ప్రచారానికి దూరంగా ఉంటూనే పార్టీ కోసం నిరంతరం పనిచేయడం చిరురాల రామన్న ప్రత్యేకతగా చెప్పబడుతోంది.పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర,కార్యకర్తలతో సత్సంబంధాలు,సుదీర్ఘ రాజకీయ అనుభవం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. 44 ఏళ్లుగా ఒకే పార్టీతో కొనసాగుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం నిబద్ధత,క్రమశిక్షణ,విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక నమూనాలో శాశ్వత నివాస ధృవీకరణ పత్రం (పీఆర్‌సీ) జారీ చేయాలి:

**మాజీ రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీద్ డిమాండ్.....**



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ : ప్రత్యేక విస్తృత దృష్టి నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న పత్ర సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు, కర్ణాటక నమూనాలో శాశ్వత నివాస ధృవీకరణ పత్రం (పీఆర్‌సీ) జారీ చేసే సమర్థవంతమైన వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని మాజీ రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీద్ డిమాండ్ చేశారు. మజ్లిస్ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ చేసిన ఈ డిమాండ్‌కు ఆయన మద్దతు తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. తన పత్రికా ప్రకటనలో షేక్ ఫరీద్ మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత, పెద్ద సంఖ్యలో పౌరులు వివిధ ప్రభుత్వ పత్రాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని కారణంగా వారు ప్రభుత్వ సేవలు, విద్యా సౌకర్యాలు మరియు సంక్షేమ పథకాలను పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శాశ్వత నివాస ధృవీకరణ పత్రం జారీకి సంబంధించి కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న ఆచరణాత్మక చర్యల మాదిరిగానే, తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు పాఠశాల ధృవపత్రాలు ఉన్నప్పటికీ, ప్రవేశానికి మరియు ఇతర అధికారిక విషయాలకు అవసరమైన ప్రాథమిక పత్రాలు లేని వారు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆయన అన్నారు. ఆయన ప్రకారం, 5 మిలియన్లకు పైగా ప్రజల వద్ద పాఠశాల ధృవపత్రాలు లేకపోవడం, అలాగే 40 లక్షలకు పైగా ప్రజల వద్ద కుల, నివాస ధృవపత్రాలు లేకపోవడం వల్ల, వారు వివిధ ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలకు దూరమవుతామని భయపడుతున్నారు. వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ సందర్భంగా, రేషన్ కార్డులు, పాస్‌పోర్ట్ పునరుద్ధరణ, ఇతర పత్రాలు పొందడంలో పౌరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఫిర్యాదులు వస్తున్నాయని, అందువల్ల తెలంగాణ ప్రభుత్వం సకాలంలో ముందుజాగ్రత్త చర్యలు తీసుకుని ప్రజలను అనవసర ఇబ్బందుల నుండి కాపాడాలని షేక్ ఫరీద్ అన్నారు. పీఆర్సీ జారీ ప్రక్రియను పూర్తిగా సులభతరం చేసి, ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని, అలాగే దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయాలకు రాకుండా ఉండేందుకు ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే, వేలాది మంది విద్యార్థులు, కార్మికులు, పేద కుటుంబాలు ప్రభుత్వ పథకాలు, స్కాలర్‌షిప్‌లు, ఇతర సౌకర్యాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ ముఖ్యమైన ప్రజా సమస్యపై ప్రభుత్వంపై సమర్థవంతంగా ఒత్తిడి తీసుకురావాలని, తద్వారా ఓటర్లు, సాధారణ పౌరుల సమస్యలను సకాలంలో పరిష్కరించవచ్చని, అవసరమైన పత్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఏ అర్హతగల పౌరుడూ ఇబ్బందులు పడకుండా చూడాలని షేక్ ఫరీద్ రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్‌కు విజ్ఞప్తి చేశారు

# విద్యార్థుల ఉపాధికి దారి చూపే డిగ్రీ కొత్త కోర్సులు

**పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలతో విద్యార్థుల తయారీ...ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్.....నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) ప్రారంభం...**



**నర్సంపేట, నేటిధాత్రి:** ఉన్నత విద్యను ఉపాధితో అనుసంధానం చేసే దిశగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) మరో ముందడుగు వేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి బీఎస్సీ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ మరియు బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) వంటి ఉద్యోగోన్నత కోర్సులను ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఉద్యోగావకాశాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యాధారిత విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విజన్--2047, జాతీయ విద్యా విధానం, ఉన్నత విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కోర్సులను రూపొందించినట్లు తెలిపారు. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులో హాస్పిటల్ మేనేజ్‌మెంట్, హెల్త్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, హాస్పిటల్ అకౌంట్స్, మెడికల్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్, హెల్త్ కౌన్సెలింగ్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ వంటి ఆధునిక అంశాల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రముఖ ఆసుపత్రులు, వైద్య సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని ఇంటర్న్‌షిప్, ఫీల్డ్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) కోర్సు ద్వారా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్, స్టాక్ మార్కెట్, ఇన్వెస్ట్‌మెంట్ ప్లానింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందిస్తామని తెలిపారు. బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు, ఎన్‌బీఎఫ్‌సీలు, ఫిన్‌టెక్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని కోర్సు రూపొందించినట్లు పేర్కొన్నారు. మూడో సంవత్సరంలోనే ఇంటర్న్‌షిప్ ద్వారా "చదువుతూ సంపాదించే" అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కళాశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, గ్రంథాలయం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ సహాయం, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, పోటీ పరీక్షలకు శిక్షణ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ వివరించారు.ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడమే మా లక్ష్యం. డిగ్రీతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ సరికొత్త కోర్సులు యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయి అని తెలిపారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నందున ఆసక్తి గల విద్యార్థులు పరిమిత సీట్లను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ మల్లం నవీన్ కోరారు.



# జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ నాయకులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి అర్ ఎస్ నాయకులు ,అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ జనహృదయ నేత జహీరాబాద్ నియోజవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాణిక్ రావు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో కల కాలం జీవించాలని ,ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని ఆకంక్షిచి,కేక్ కట్ చేసి నాయకులు ఒకరి ఒకరు కేక్ తినిపించి ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు,తంజిం,మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు బండి మోహన్ కౌన్సిలర్లు మహిపాల్,దీపక్,జాకీర్,విశ్వేశ్వర్,ప్రవీణ్ ,శంకర్ రెడ్డి ,మాజి కౌన్సిలర్ లు , వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీ లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,యువ నాయకులు,విద్యార్థి నాయకులు ,బి అర్ ఎస్ కుటుంబసభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ గ్యారంటీతో గ్రామోద్ధరణ: ఉపాధిహామీ 125 రోజులకు పెంపు, తెలంగాణకు రూ. 3825 కోట్లు విడుదల

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అరికాంతపు కృష్ణారెడ్డి......**



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** గ్రామీణ భారతాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. "వికసిత్ భారత్ 2047" లో భాగంగా ప్రవేశపెట్టిన VB-GRAM G Ac కింద తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కోసం రూ. 3825 కోట్ల నిధులను విడుదల చేసింది.బిజెపి మండల పార్టీ ప్రధానకార్యదర్శి మరికాంతపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ "మోడీ గ్యారంటీ అంటే మాట ఇస్తే నిలబెట్టడమే. గ్రామమే దేశానికి పునాది అని బిజెపి గట్టిగా నమ్ముతుంది. అందుకే గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసింది.ఈ పథకంలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచారు. 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించకపోతే 0.5% వడ్డీతో కలిపి చెల్లించేలా చట్టం తెచ్చారు. అలాగే వ్యవసాయ పనులు జరిగే సమయంలో రైతు కూలీలకు ఇబ్బంది లేకుండా 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం ఇచ్చారు.గతంలో నిధులు ఇచ్చి మరిచిపోయేవారు. కానీ బిజెపి ప్రభుత్వం ప్రతి రూపాయిని గ్రామీణ ప్రజల సంక్షేమానికి, మౌలిక సదుపాయాలకు వాడుతోంది. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అనే నినాదంతో చివరి వ్యక్తి వరకు సంక్షేమం అందించడమే మా ధ్యేయం" అని ఆయన అన్నారు."ప్రతి గ్రామానికి అభివృద్ధి, ప్రతి కుటుంబానికి భరోసా" అనేదే బిజెపి ప్రభుత్వ నిబద్ధత అని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# మేడారం వెళ్తుండగా ప్రమాదం..

**ట్రాలీ బోల్తా ఒకరు మృతి.నలుగురికి తీవ్ర గాయాలు.**



**నర్సంపేట, నేటిధాత్రి:** సూర్యాపేట జిల్లా వేములపల్లి గ్రామం నుంచి ములుగు జిల్లా మేడారం వైపు వెళ్తున్న టిఎస్ 11 యుసి 8983 నంబర్ గల అశోక్ లేలాండ్ ట్రాలీ గురువారం ఉదయం నర్సంపేట మున్సిపాలిటీ శివారు ముత్తోజిపేట గ్రామం వద్ద ప్రమాదానికి గురైంది. వాహనం వెనుక టైర్ ఒక్కసారిగా పగిలిపోవడంతో వాహనం అదుపు కోల్పోయి ట్రాలీ బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ట్రాలీలో ప్రయాణిస్తున్న 23 మందిలో చీముల అంజయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.కాగా క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం క్షతగాత్రుల సమీప ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిసింది.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మృతదేహాన్ని నర్సంపేట పోస్ట్ మార్టన్ తరలించారు.మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నర్సంపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్ తెలిపారు.

# విపత్తుల సమయంలో ఎస్డీఆర్ఎఫ్ కీలకం

**ఎప్పుడైనా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలి...జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ లోని 17 వ బెటాలియన్ లో ఎస్డీఆర్ఎఫ్ యంత్రాలు, పరికరాల ప్రదర్శన.హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే...**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** విపత్తుల సమయంలో స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డీ ఆర్ ఎఫ్) అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని 17 వ బెటాలియన్ లో స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డీ ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో విపత్తులు, వరదలు వచ్చే సమయంలో ఉపయోగించే యంత్రాలు, పరికరాల ప్రదర్శన గురువారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులను గుర్తించే కెమెరా, రిమోట్ కంట్రోల్ లైఫ్ బోయ్ (ప్రాణరక్షక తేలియాడే పరికరం), తనిఖీ రంధ్రం చేసే పరికరం, ఎత్తైన వెలుతురు స్తంభం (లైట్ మాస్ట్), రక్షణ కార్యక్రమాల కోసం ఉపయోగించే రోటరీ కట్టింగ్ యంత్రం, గాలి ద్వారా బరువులను ఎత్తే లిఫ్టింగ్ బ్యాగ్, పీవీసీ రక్షణ దుస్తులు, హైడ్రాలిక్ స్ప్రెడర్ కట్టర్ (లోహాన్ని విప్పే, కత్తిరించే పరికరం) ప్రదర్శన లో పెట్టగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి పరిశీలించారు. ఒక్కో యంత్రం పనితీరు, వాటిని ఉపయోగించే విధానాన్ని వివరించారు. గత ఏడాది వరదలు వచ్చినప్పుడు కామారెడ్డి, వరంగల్ ఇతర ప్రాంతాల్లో ఎస్ డీ ఆర్ ఎఫ్ టీమ్ అందించిన సేవల వీడియోలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో నాలుగు రిజర్వాయర్లు ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ, మల్కపేట ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంతో పాటు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో భారీ వరదలు వచ్చే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్ డీ ఆర్ ఎఫ్ బృందం శిక్షణ లో నేర్చుకున్న అంశాలు విపత్తులు సంభవించినప్పుడు తక్షణమే వినియోగించాల్సి వస్తుందని తెలిపారు.అప్పుడు ప్రతి నిమిషం విలువైందని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులు ఒక టీమ్ గా సమాచారం చేరవేస్తూ.. వరదలు వచ్చినప్పుడు సమన్వయంతో సేవలు అందించాలని ఆదేశించారు. గత ఏడాది వరదలు వచ్చినప్పుడు వివిధ జిల్లాల్లో ఉత్తమ సేవలు అందించిన ఎస్డీఆర్ఎఫ్ బృందం, ఇతర అధికారులను అభినందించారు. ఎప్పుడైనా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. వర్షాలు వస్తే సేవలు అందించేందుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉండాలని సూచించారు. గత ఏడాది వరదలు సంభవించి ఇబ్బంది పడిన చోట్ల అధికారులు పరిశీలించి.. ఇంకా కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. విపత్తులు సంభవించినప్పుడు వాడే పరికరాలు, యంత్రాలతో మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. ఇంకా ఏమైనా యంత్రాలు, పరికరాలు కావాల్సి ఉంటే ముందస్తుగా తెప్పించాలని సూచించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కమాండెంట్ పీ జె.పి.సి. ఛటర్జీ, అడిషనల్ కమాండెంట్ ఎంఐ సురేష్,అసిస్టెంట్ కమాండెంట్ సురేష్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు,ఎస్డీఆర్ఎఫ్ ఆర్ఐ బండి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్గోల్ రహదారి అభివృద్ధికి హామీ -- ఫహీమ్ ఖురేషీకి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి






**జహీరాబాద్, నేటిధాత్రి:** అల్గోల్: అల్గోల్ మైనారిటీ హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఉ అధ్యక్షులు ఎం.డి. ఫహీమ్ ఖురేషీను అల్గోల్ గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్గోల్ గ్రామ ప్రధాన రహదారి నిర్మాణానికి సంబంధించిన సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఫహీమ్ ఖురేషీ, అల్గోల్ గ్రామ రహదారి అభివృద్ధి అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రహదారి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తే అల్గోల్‌కు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ హరికృష్ణ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సుభాష్‌నగర్, రాంనగర్ కాలనీలలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆర్డీఓ హరికృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో పిల్లల హాజరు రిజిస్టర్లు, ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న బాలామృతం, కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు. అలాగే సంబంధిత స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషకాహారాన్ని నాణ్యతతో, సమయానికి పంపిణీ చేయాలని అంగన్‌వాడీ టీచర్లకు ఆదేశించారు. అలాగే పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద కేంద్రం పేరుతో బోర్డులు లేకపోవడాన్ని గమనించి, బోర్డులు లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో తహశీల్దార్ లక్ష్మీరాజయ్య, జిపిఓ కిరణ్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముద్ద చర్మ వ్యాధి నిరోధకానికి పశువులకు టీకాలు :పాండియన్



**జహీరాబాద్, నేటిధాత్రి:** రాయికోడ్ మండల పరిధిలోని యూసఫ్ పూర్ గ్రామంలో పశువులకు ఎద్దు, ఆవులు, లేగ దూడలకు ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగిందని మండలం పశు వైద్యాధికారి పిజిఎస్ తెలిపారు. గ్రామంలోని మొత్తం 96 పశువులకు టీకాలను వేయడం జరిగిందని అన్నారు.గ్రామ సర్పంచ్ పెట్లోళ్ల సంగారెడ్డి,పశు వైద్య సిబ్బంది దేవిదాస్, ఘన్ని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టకూటి కోసం కరెంటు స్తంభం పై.. ప్రాణాలతో చెలగాటం



**అనుమతులు లేకుండానే వెంచర్ ప్రచారం.. కూలీల ప్రాణాలు పణంగా..**

**బాలానగర్, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రం నుండి గుండేడు గ్రామానికి వెళ్లే రహదారిపై గురువారం ఓ వెంచర్ ప్రచారం కోసం విద్యుత్ స్తంభాలకు చిన్న పార్టీ హోర్డింగులు కడుతున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. వెంచర్ యజమాని కాంట్రాక్టర్ ద్వారా నిరుపేద కూలీలను కరెంటు సరఫరా కొనసాగుతున్న విద్యుత్ స్తంభాలపై ఎక్కించి బ్యానర్లు కట్టించడంతో వాహనదారులు, బాటసారులు భయాందోళనకు గురయ్యారు.పొట్టకూటి కోసం ప్రమాదకర పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలపైకి ఎక్కిన కూలీల ప్రాణాలను పణంగా పెట్టడం బాధ్యతారాహిత్యమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంచర్ ప్రచారం కోసం అమాయక కూలీల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం సరికాదని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్‌ను ఫోన్‌లో సంప్రదించగా, విద్యుత్ స్తంభాలకు బ్యానర్లు కట్టేందుకు ఎవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా అనుమతి లేకుండా బ్యానర్లు ఏర్పాటు చేస్తే వాటిని వెంటనే తొలగిస్తామని తెలిపారు. అలాగే తీవ్ర గాలులు వీచినప్పుడు బ్యానర్లు ఊడి విద్యుత్ తీగలకు చిక్కుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యే అవకాశం కూడా ఉండటంతో ఇటువంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది....



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి రాష్ట్రంలో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి జర్నలిజం నాలుగో స్తంభం అని, వార్తల్లో వేగం అవసరమే, కానీ విశ్వసనీయత అంతకంటే ముఖ్యమైనదన్నారు. సత్యం, నైతికత, సామాజిక బాధ్యతలను జర్నలిజం ఎల్లప్పుడూ పరిరక్షించాలనీ సూచించారు. ప్రజల గొంతుకగా, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా మీడియా మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు మంజూరి విషయంలో త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి అందుకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. వీటితోపాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



అవి పని చేయకుండా పోయాయని వాపోయారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పనిచేసే విలేకరులు అందరికీ ప్రభుత్వం తక్షణమే ఇల్లు కట్టుకునే వారికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని ఆయన మంత్రిని కోరారు. అయితే కొంతమంది విలేకరులు జిల్లాలో ఇప్పటికే ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నారని వారికి వెంటనే అట్టీ డబ్బులు చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు జర్నలిస్టులకు అవసరమైన ప్లాటు, ఇల్లు ఇతర సంక్షేమ ఫలాలు మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సభాముఖంగా మంత్రిని కోరారు.

**ఒకప్పుడు నేను జర్నలిస్టునే... ఆ బాధ ఏంటో నాకు తెలుసు**

**రఘునందన్ రావు, మెదక్ ఎంపీ....** ఒకప్పుడు తానూ విలేకరిగా పని చేశానని ఆ ఫీల్డ్ లో ఎలాంటి బాధలు ఉంటాయో తనకు కూడా తెలుసని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఇవాళ రాత్రి అమెరికా పర్యటన ఉన్నా కూడా జర్నలిస్టుల ఆహ్వానాన్ని మన్నించి, ఇది ఎంతో ముఖ్యమని భావించి ఈ మహాసభ కు రావడం జరిగిందని ఎంపీ వివరించారు. జర్నలిస్టులు ఏవైతే సమస్యలు ఎదుర్కొంటున్నారో వాటన్నిటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని ఆయన విలేకరులకు హామీ ఇచ్చారు.

**ప్రాణాలు పణంగా పెట్టి పని చేసే జర్నలిస్టులకు హెల్త్ కార్డు ఎంతో అవసరం**

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ....** నిత్యం వార్త సేకరణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యం లెక్కచేయకుండా పని చేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డు ఎంతో ముఖ్యమని టియుడబ్ల్యూజే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసిందని, కానీ అవి కేవలం రెండున్నర సంవత్సరాలు మాత్రమే పని చేశాయని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టులకు అందించే హెల్త్ కార్డు విషయంలో మామూలు ఉద్యోగుల నుంచి సంవత్సరానికి ఎలా రుసుము చెల్లించి తీసుకుంటున్నారో వాటి దగ్గర కూడా తీసుకుంటే బాగుంటుందని ఆయన మంత్రికి తెలిపారు. గతంలో ఫ్రీగా హెల్త్ కార్డు ఇవ్వడంతో అవి చాలా చోట్ల పనిచేయకుండా అనేకమంది జర్నలిస్టులు అనేక రకాలుగా సమస్యలు ఎదుర్కొని తిరిగి

# నడికూడ నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే



**నడికూడ, నేటిధాత్రి:** ఇటీవల నూతనంగా నడికూడ మండల ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతనంగా గెలుపొందిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నారగాని రమేష్, ప్రధాన కార్యదర్శి పంచనేని భాస్కర్ రావు,కోశాధికారి జమాలుద్దీన్,కార్యవర్గ సభ్యులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా గెలుపొందిన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు జర్నలిస్టుల సంక్షేమానికి ఎంతో కృషి చేయాలని అన్నారు అదేవిధంగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఘనంగా సన్మానించారు. అనంతరం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రెస్ క్లబ్ కమిటీ మర్యాదపూర్వకంగా కలవగా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్,ఫర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకన్నను మర్యాదపూర్వకంగా కమిటీ సభ్యులు కలవగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.నూతన మండలం ఏర్పడిన తర్వాత మొదటగా నూతన ప్రెస్ క్లబ్ ఏర్పడడం చాలా సంతోషకరంగా ఉందని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని పలువురు ప్రెస్ క్లబ్ కమిటీకి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గడ్డం బాలరాజు, కమిటీ ఉపాధ్యక్షులు విజయ్, ముక్కెర చిరంజీవి,సంయుక్త కార్యదర్శులు బైరి సుధీర్ కుమార్,బొమ్మ అశోక్, కార్యవర్గ సభ్యులు బెజ్జంకి రాజేందర్,తోంబురపు రజినీకాంత్,తాళ్ళ రవి,చుక్క సతీష్ పాల్గొన్నారు.

# దొరల బంగ్లాలో గుడుంబా విక్రయాలను అరికట్టాలి

**బస్తీవాసుల డిమాండ్ 25 ఏళ్లుగా యథేచ్ఛగా గుడుంబా అమ్మకాలు.చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి..గుడుంబాతో కుటుంబాలు ఛిన్నాభిన్నం..అక్రమ వ్యాపారంపైఉక్కుపాదం మోపాలి**



**మంచిర్యాల, నేటిధాత్రి:** మందమర్రి పట్టణంలోని దొరల బంగ్లా ప్రాంతంలో గుడుంబా తయారీ,విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని,దీంతో స్థానిక ప్రజల జీవన విధానం దెబ్బతింటోందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు.అక్రమ గుడుంబా తయారీ, విక్రయాలను వెంటనే అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ శాఖతో పాటు జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.గురువారం దొరల బంగ్లా ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో గొర్రె రామచందర్,కనకం రవీందర్, బచ్చలి సురేందర్,బత్తుల సరిత మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఈ ప్రాంతంలో గుడుంబా తయారీ,విక్రయాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు.పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని వాపోయారు.అక్రమ గుడుంబా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.గుడుంబా మత్తుకు బానిసలవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని,ముఖ్యంగా నిరుపేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండేళ్లలో గుడుంబా సేవించి అనారోగ్యానికి గురై 15 మంది మృతి చెందినట్లు తెలిపారు.కుటుంబ పెద్దలను కోల్పోయిన అనేక కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.యువత గుడుంబా వ్యసనానికి గురికావడం అత్యంత ఆందోళనకర విషయమని,ఇదే పరిస్థితి కొనసాగితే మరిన్ని కుటుంబాలు విషాదంలో మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మహిళలు, చిన్నారులు కూడా ఈ పరిస్థితుల వల్ల తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారని తెలిపారు.దొరల బంగ్లా ప్రాంతంలోని గుడుంబా తయారీ కేంద్రాలు,విక్రయ స్థావరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తరచూ ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఆబ్కారీ శాఖను కోరారు.అక్రమ మద్యం తయారీ,విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని బస్తీవాసులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంపత్,వెంకటేశ్వర్లు,బాసాని శ్రీనివాస్‌తో పాటు పలువురు స్థానికులు,మహిళలు, యువకులు పాల్గొని గుడుంబా నిర్మూలన కోసం ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు.

# వందేళ్ల కలను సాకారం చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామ శివారులోని మోరంచ వాగు వద్ద పొలాలకు వెళ్లే ప్రధాన దారి దాదాపు వందేళ్లుగా దయనీయ స్థితిలో ఉండేది.రోడ్డు సరిగా లేక రైతులు,గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ,గతంలో ఏ ప్రజాప్రతినిధి కూడా దీనిపై దృష్టి సారించలేదు. ఈ సమస్యను గుర్తించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రూ. 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు పూర్తిచేయించారు. గురువారం ఆయన ఈ సీసీ రోడ్డును అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పొలాలకు చేరుకునేలా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్,ఎంపీడీవో, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, గ్రామ పెద్దలు,రైతులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అధికారులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ అధికారులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికలు, కార్యాలయ రికార్డులు,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివరాల నమోదు అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు,సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు.ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని,ఈ నెల 24వ తేదీ లోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా పనులు వేగవంతం చేయాలని తెలిపారు.ఓటర్ల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాలలో పొందుపరిచిన సమాచారాన్ని బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులుగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి పెండేసి వివరాలను పరిశీలించారు.వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.అనంతరం నెన్నెల మండలం ఆవడం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి సందర్శించి తరగతి గదులు,మధ్యాహ్న భోజనం పథకం అమలు,సైన్స్ వేర్ నిర్వహణ,రిజిస్టర్లను పరిశీలించారు.అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,భోజనశాల, అదనపు గదులు,ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించిహౌహోనాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యారంగంలో దేశంలో, రాష్ట్రంలో ఉన్నత స్థానాలలో నిలిచిందని,జిల్లాలో దాదాపు 320 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, అడ్మిషన్లలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు.గత సంవత్సరంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో 3 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని, ఒక గుర్తింపు ద్వారా 75 శాతం హాజరు నమోదు అవుతుందని తెలిపారు.జిల్లాలో 700 లకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని,ఈ పాఠశాలలలో దాదాపు 44 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సకల సౌకర్యాలతో విద్యార్థులకు విద్యా అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో విద్యారంగంలో 150 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని,ఇందులో సి.ఎస్.ఆర్. 80 కోట్ల రూపాయలు,ఈ.జి.ఎస్. 20 కోట్ల రూపాయలు,సమగ్ర శిక్ష 11 కోట్ల రూపాయలు,నాబార్డు 6 కోట్ల రూపాయలు,ప్రధానమంత్రి జన్ మన్ 3 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి జుగా 3 కోట్ల రూపాయలతో పాటు ప్రభుత్వ నిధులతో పాఠశాలల అభివృద్ధి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను కల్పిస్తున్న సౌకర్యాలతో పాఠశాలలలో అడ్మిషన్లు అడుగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల అప్‌గ్రేడేషన్,పనితీరు ప్రోత్సాహక వేతనం అమలు చేయాలి

**సింగరేణి అధికారుల దీక్షకు రిటైర్డ్ డిప్యూటీ సీఎంఓ సంఘీభావం...**



**జైపూర్, నేటిధాత్రి:** సింగరేణి అధికారుల న్యాయమైన వేతనాల అప్‌గ్రేడేషన్,పనితీరు ప్రోత్సాహక వేతనం (పీఆర్పీ) అమలు,ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సీఎంఓఏఐ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (డిప్యూటీ సీఎంఓ) డా. జె.ప్రభాకర్ గురువారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారుల న్యాయమైన వేతనాల అప్‌గ్రేడేషన్,పనితీరు ప్రోత్సాహక వేతనం (పీఆర్పీ)తో పాటు సీఎంఓఏఐ ప్రతిపాదించిన అన్ని న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని కోరారు.అధికారుల ఐక్యతతో కొనసాగుతున్న ఈ ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.జూన్ 29 నుంచి జూలై 13 వరకు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా గురువారం పదకొండో రోజు కార్యక్రమం సీఎంఓఏఐ ఎస్టీపీపీ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగింది.ఈ రిలే నిరాహార దీక్షలో మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. జానకి,రిటైర్డ్ డిప్యూటీ సీఎంఓ డా. జె.ప్రభాకర్, విద్యుత్--యాంత్రిక విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ డి. విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్--యాంత్రిక విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ పి. ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# కనుల పండుగగా పెద్దమ్మ తల్లి, పోతరాజు విగ్రహ ప్రతిష్ట

**హాజరైన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,మెపా వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్....శ్రీ పెద్దమ్మతల్లి, పోతరాజు విగ్రహాల ప్రతిష్టాపనను కనుల పండుగగా నిర్వహించారు.**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి, పోతరాజు ఆలయంలో విగ్రహ ప్రతిష్టను వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరన మధ్య భక్తుల కోలాహలంగా నిర్వహించారు. గాంధీనగర్ గ్రామ ముదిరాజుల ఆహ్వానం మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్,ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. వివిధ గ్రామాల భక్తులు ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, మత్స్యశాఖ జిల్లా చైర్మన్ చిలుకల పాణి, బిజెపి జిల్లా నాయకులు వెన్నంపల్లి పాపయ్య, మత్స్య శాఖ డైరెక్టర్ బండి శీను, ఉపాధ్యక్షులు చాలా కృష్ణస్వామి మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య గణప సముద్రం మత్స్యశాఖ చైర్మన్ రాజు కార్యదర్శి కొంతం గణపతి సానబోయిన రాజకుమార్, సాదు రఘు, పులి రజనీకాంత్ జిట్టబోయిన సాంబయ్య,డైరెక్టర్ పల్లెబోయిన కృష్ణంరాజు కుల పెద్దలు బోళ్ళ బాలకృష్ణ,పలబోయిన పెద్ద స్వామి మాజీ కుల పెద్దలు పల్లబోయిన రాజయ్య, బోళ్ల సుదర్శన్, సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్, పల్ల బోయిన నికిల్, మహేందర్, బోళ్ళ గణేష్, రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో డ్రైనేజీ మురికి కాలువలు శుభ్రం చేయాలని కాలనీవాసులు కోరుచున్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆరో వార్డులో డ్రైనేజి పై కప్పు పగిలిపోవడంతో. అందులో. మురికి నీరు బయటకి వస్తుందని. ప్రధాన రహదారికి డ్రైనేజీ అనుకొని ఉండడంతో ఇబ్బందిగా మారుతుందని. వర్ష భావం వల్ల డ్రైనేజీలో నీరు నిలిచి ఇబ్బందికరంగా మారుతుందని. సీజనల్ వ్యాధులు దృష్టిలో ఉంచుకొని దోమలు వ్యాప్తి చెందకుండా. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని. డ్రైనేజీల వల్ల జ్వరాల బారిన పడేఅవకాశం ఉందని. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని. గ్రామపంచాయతీ సిబ్బందికి పాలకవర్గానికి ఎన్నిసార్లు విన్నవించిన లాభం లేకుండా పోయిందని ఇక్కడి కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామపంచాయతీ సిబ్బందిచే డ్రైనేజీలు మురికి నీళ్లు కాలువలు శుభ్రం చేసి. ముందస్తుగా వ్యాధిన బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు. కోడం ధర్మపురి. జిందం సంతోష్. గిరి పెల్లి వెంకన్న. బుస వైకుంఠం. గజ బింకర్ సంతోష్. గాజుల సాయి. ప్రజల తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్య ధాత్రి

శుక్రవారం

# కాన్పు సజావుగా జరగాలంటే..
# ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.



ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

# పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?



వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

# అధిక బరువుతో బాధపడుతున్నారా..
## అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.

ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.



# కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా..
# ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి? జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని



జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

# మెరుగైన ఆరోగ్యం కోసం
# ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణలు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు. మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా



సమతులాహారం మితాహారం తగినంత నీరు తీసుకోవాలి మొక్కల ఆధారిత ప్రొటీన్స్
తీపి పదార్థాలకు చెక్ ఆరోగ్యకర కొవ్వులు మనసుపెట్టి తినడం సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

# ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో
# మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు. ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లింగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి



గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.



# 3 ట్రిలియన్ తెలంగాణే లక్ష్యం

- దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
- తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలింపు



## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ : సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు
- ఇండియాస్ నెక్స్ట్-జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి :

2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్నె క్స్ట్-జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.

యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీని నెలకొల్పామని తెలిపారు. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకు వస్తున్నారని చెప్పారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని, బ్లూ కాలర్
ఉద్యోగుల్లో కొత్త నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయని పేర్కొన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుందని, అయినప్పటికీ నగరాన్ని కాలుష్య సమస్య వేధిస్తోందన్నారు. ప్రస్తుతం 1.34 కోట్ల మంది ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారని తెలిపారు.

ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్) జోన్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నామని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమేనని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్షాలు కూడా సహకరించాలని కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు.

అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.మీ. ప్రాంతాన్ని
సమగ్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్ జోన్, ప్యూర్ జోన్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10 శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రైతులు చేసిన త్యాగాల వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని సీఎం కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సీతారాంపూర్‌లో నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి త్వరలో మరోసారి వస్తానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, నేటిధాత్రి :

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

జోన్--1ఏ, జోన్--1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ., ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో రివర్‌ఫ్రంట్ పనులు చేపట్టనున్నారు. భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణం తీసుకోనుండగా, మిగిలిన రూ.2,845.12 కోట్లు ఓసీఆర్ఏ లేదా హడ్కో నుంచి రుణంగా సమీకరించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ విధానంలో చేపట్టనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ నియామకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని లిలిఎంఆర్‌డీసీఎల్ కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## బీఆర్ఎస్ ఖాతాలోని రూ.1,400 కోట్లు పంచాలి

భద్రాద్రి కొత్తగూడెం, నేటిధాత్రి:

బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదా? అని ప్రశ్నించారు.

బాయిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

"మా పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా ఫిర్యాదులు ఇచ్చారు. టీఆర్ఎస్ పేరు నాకు రాకుండా కుట్రలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి నీతి, నియమాలు అంటూ ఏమీ లేవా? తల్లి, చెల్లి అనే సభ్యత మరిచి పార్టీ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.

నా కంఠంలో ప్రాణమున్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లను. నా పోరాటాలు ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, భాజపా చేతులు కలిపాయి" అని ఆరోపించారు.

ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రోకో కింద కేటీఆర్ అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్‌రావు అనకొండ లాంటివారని విమర్శించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఇంకా ఆయన్నే ముందుకు పెడుతోందన్నారు.

"ఆ పార్టీ ఈ జన్మలో బాగుపడదు... అధికారంలోకి రాదు. పెద్దాయనకు మరకలు అంటించిన ఆయనకు మూడు నెలలు మంత్రి పదవి కావాలంట. కేటీఆర్ ఇటీవల రూ.188 కోట్లతో ఓ ఇంగ్లిష్ పత్రిక కొనుగోలు చేశారు. ఫీనిక్స్ సంస్థకు రూ.80 వేల కోట్ల విలువైన భూములు కట్టబెట్టారు. ఆ సంస్థ రూ.33 లక్షల టన్నుల కలపను కొట్టేస్తోంది" అని కవిత ఆరోపించారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నాం

**రెండున్నరేళ్లలోనే రూ.35 వేల కోట్లు రైతులకు అందజేశాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ఖమ్మం, నేటిధాత్రి:

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు.

గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

చింతకాని మండలం జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్‌రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు.

పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కోసం కేవలం రెండున్నరేళ్లలోనే రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పారు.

కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కు ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు.

రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల వరకు పూర్తిస్థాయిలో అందరికీ రూ.8,759 కోట్లు అందించినట్లు వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1,900 కోట్లు రైతు భరోసా కింద తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

మెగా రైతు మేళా ప్రాంగణంలోనే శుక్రవారం మధ్యాహ్నం రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై సీఎం రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ, కడెం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ బలంగా ఉన్నాయని, బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టుల పరిస్థితి రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని వ్యాఖ్యానించారు.

ఖమ్మం జిల్లాకు గత ప్రభుత్వాలు తగిన నీటి వనరులు అందించలేదని, ఆ విషయాన్ని చరిత్రతో సహా నిరూపిస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ అని, 2023 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆ పార్టీ నేతలు జిల్లాల పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతోందని, రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, ఆరుతడి పంటలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు, రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆ నీరు ఇవాళ లేదా రేపటిలోగా వైరా రిజర్వాయర్‌కు చేరుతుందని వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

మధిర నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరడంతో రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు.

ప్రకృతి, కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో లేకపోయినా రైతుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కేంద్రం నుంచి అవసరమైన ఎరువులు సాధించామని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు సాంకేతికతను వినియోగిస్తూ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే వర్షాల సమాచారాన్ని కూడా సాంకేతికత ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని వెల్లడించారు.

సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేయడం లేదని విమర్శించే వారికి లెక్కలతో సహా సమాధానం చెబుతామని అన్నారు. రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటోందన్నారు.

## కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే

అమరావతి, నేటిధాత్రి:

సంప్రదాయ కళలను పరిరక్షించడం అంటే వాటిని ప్రోత్సహించడం మాత్రమే కాదని, వాటిని జీవనాధారంగా చేసుకున్న కళాకారుల ఆరోగ్యం, సంక్షేమాన్ని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో మాట్లాడిన సమయంలో వారు ఎదుర్కొంటున్న వృత్తి సంబంధిత ఆరోగ్య సమస్యలు తన దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో ఆత్మీయంగా మమేకమయ్యే అవకాశం లభించిందన్నారు. వారి అసాధారణ నైపుణ్యం, అపారమైన ఓర్పు, వృత్తిపట్ల ఉన్న అంకితభావం ఎంతో ఆకట్టుకున్నాయన్నారు.

ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కళాకారులు వెన్ను, మెడ, కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తమ చేతుల మీద మోస్తున్న కళాకారుల ఆరోగ్యాన్ని కాపాడటం కూటమి ప్రభుత్వ బాధ్యత అని బలంగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

కళాకారుల సమస్యలను తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి రాష్ట్రంలోని వివిధ హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారీ కళాకారులు, పశ్చిమ గోదావరి జిల్లాలోని సీతారాంపురం క్రోషే లేస్ కళాకారుల కోసం నిన్న (జూలై 8న) వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు పవన్ చెప్పారు. ఈరోజు (గురువారం) జూలై 9న ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి బొమ్మల కళాకారులు, కాకినాడ జిల్లాలోని ఉప్పాడ చేనేత కార్మికులు, కడప జిల్లాలోని మాధవరం చేనేత కార్మికులు, అనంతపురం జిల్లాలోని యాడికి చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 10న విజయనగరం జిల్లాలోని బొబ్బిలి వీణ కళాకారులు, అనకాపల్లి జిల్లాలోని ఎటికొప్పాక కళాకారులు, ఏలూరు జిల్లాలోని హ్యాండ్ నాటెడ్ వూలెన్ పైల్ కార్పెట్ కళాకారులు, మదనపల్లె చేనేత కార్మికుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అలాగే, జూలై 11న సత్యసాయి జిల్లాలోని ధర్మవరం చేనేత కార్మికులు, శ్రీకాకుళం జిల్లాలోని బుడితి ఇత్తడి కళాకారులు, కృష్ణా జిల్లాలోని పెడన బ్లాక్ కలంకారీ కళాకారులు, తిరుపతి జిల్లాలోని చెక్క శిల్ప కళాకారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఏపీలోని మరిన్ని హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ఇదే తరహాలో వైద్య శిబిరాలను దశలవారీగా కొనసాగిస్తామని పవన్ చెప్పారు.

ఈ శిబిరాల ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన చోట నిపుణుల వైద్య సేవలు, నిర్ధారణ పరీక్షలు, తదుపరి చికిత్సకు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి హస్తకళాకారుడు, ప్రతి చేనేత కార్మికుడు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. "కళను గౌరవించడం అంటే కళాకారుడి శ్రమను గౌరవించడం. కళాకారుడి శ్రమను గౌరవించడం అంటే ఆయన ఆరోగ్యాన్ని కాపాడటం. కళాకారులు ఆరోగ్యంగా ఉంటేనే మన సంప్రదాయాలు, వారసత్వం భావితరాలకు సజీవంగా నిలుస్తాయి. కళను కాపాడాలంటే.. ముందు కళాకారుడిని కాపాడాలి" అని ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## వైసీపీ పాలనతో ప్రజలకు తప్పని ఇక్కట్లు

నంద్యాల, నేటిధాత్రి:

గత వైసీపీ పాలకుల నిర్ణయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల్లో భయాందోళనలు సృష్టించిందని విమర్శించారు. మాట వినని వారి భూములను 22ఏ జాబితాలో చేర్చారని వ్యాఖ్యానించారు. బనగానపల్లెలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆస్తిపై ప్రజలకే హక్కు ఉండాలని స్పష్టం చేసిన సీఎం.. భూమి ప్రజలదైతే పట్టా పుస్తకాలపై, భూమి సరిహద్దు రాళ్లపై గత ప్రభుత్వం తమ ఫొటోలు, పేర్లు ముద్రించడం సరైంది కాదన్నారు. ఫొటోల పిచ్చి పరాకాష్ఠకు చేరిందని విమర్శించారు.

జగన్ ఫొటోలతో ఉన్న పాత పట్టాదారు పాస్ పుస్తకాలను రద్దు చేసి, ఇప్పుడు రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. రైతులకు పారదర్శకమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రతి సమస్యనూ పరిష్కరించే బాధ్యత తమదేనని చెప్పారు. దళారీ వ్యవస్థకు తావు లేకుండా గ్రామసభల్లోనే పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

పట్టాదారు పాస్ పుస్తకాలపై ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా భూమికి సంబంధించిన పూర్తి వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 70 ఏళ్ల నాటి సమస్యలను పరిష్కరించాం. భూముల వివరాలన్నీ మీ సమక్షంలోనే పొందుపరుస్తున్నాం. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా గ్రామసభల్లోనే పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. 6,887 గ్రామాల్లో సర్వే చేశాం. 29,04,000 పాస్ పుస్తకాలు ఇచ్చాం. క్యూ ఆర్ కోడ్‌లో రికార్డులన్నీ స్పష్టంగా ఉంటాయి. డోన్‌లో ఎన్నో ఏళ్లుగా వక్ఫ్ భూములు సాగు చేసుకుంటున్న 784 మంది రైతుల సమస్యను పరిష్కరించాం" అని వివరించారు.




రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దని సూచించారు. కుల, మతాలను విభజించే ప్రయత్నాలను సహించబోమన్నారు. "రావణ్ అనే వ్యక్తి పురాణాలను దూషించాడు. రాముడు, సీతపై నీచంగా మాట్లాడాడు. తీవ్రవాదాన్ని, పాకిస్థాన్‌ను సమర్థించాడు. ఇలాంటి వారికి గొడ్డలి పార్టీ ఆర్థిక సాయం చేసింది. రాష్ట్రంలో వింత ప్రవర్తన కలిగిన కొందరు వ్యక్తులు ఉన్నారు. ఆస్తి కోసం తల్లిని హింసిస్తున్నారు. ఓట్ల కోసం చనిపోయిన తండ్రికి పూజలు చేస్తున్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి మనకు అవసరమా? తల్లులంటే గౌరవం ఉండాలనే 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. గొడ్డలి పార్టీ విసుగు, విరామం లేకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. కులం, మతం, ప్రాంతాల వారీగా ప్రజలను ముక్కలు చేసే కుట్రకు పాల్పడుతోంది. రాయలసీమలో ముఠాలు లేకుండా చేసింది తెలుగుదేశం పార్టీయే. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణగా ప్రభుత్వం ఉండాలి. ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మనోభావాలను దెబ్బతీయడం మంచిది కాదు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని మరోసారి హెచ్చరిస్తున్నాను" అని చంద్రబాబు అన్నారు.

గ్రామసభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. బనగానపల్లె బ్రహ్మంగారు నడయాడిన పవిత్ర ప్రాంతమని పేర్కొన్న ఆయన, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి కంటే అరాచక పాలనే ఎక్కువగా కనిపించిందని అన్నారు.

టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని మంత్రి విమర్శించారు. ఐదేళ్లలో రాయలసీమ కోసం వైసీపీ నేతలు ఏం చేశారో, తాము ఏం చేశామో ప్రజల సమక్షంలో చర్చకు రావాలని సవాల్ చేశారు.

బనగానపల్లె బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని టీడీపీ ప్రభుత్వం ప్రారంభిస్తే, వైసీపీ ప్రభుత్వం దానిని నిలిపివేసిందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మళ్లీ తమ ప్రభుత్వం ఆ పనులను వేగవంతం చేసి, బైపాస్ రోడ్డు నిర్మాణంలో 70 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.

అలాగే బనగానపల్లెలో 41 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేశామని మంత్రి వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేశారని బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర సెక్రటరీగా పూర్ణచందర్



హనుమకొండ, నేటిధాత్రి:

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర సెక్రటరీగా కందుకూరి పూర్ణచందర్‌ను నియమించినట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు

### నియామక పత్రం అందజేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రీగుంట సునీల్ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు వెల్లడించారు.

హనుమకొండ జిల్లా కాకాజీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర ముఖ్య సలహాదారు కొమ్ముల బాబుతో కలిసి పూర్ణచందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సంస్థను బలోపేతం చేస్తూ, గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు, మాదిగ యువతలో చైతన్యం, హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. సంస్థ మరింత విస్తరించి మాదిగ సమాజ సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రికార్డు

విజయవాడ, నేటిధాత్రిం :

గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో వినూత్న సంస్కరణలను అమలు చేసిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర చరిత్రలోనే అత్యుత్తమ ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు చెప్పారు.

కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల ధాన్యం సేకరణ విజయవంతంగా పూర్తవడంపై పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులు, రైస్ మిల్లర్లతో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో అధికారులు బాగా పని చేశారని కొనియాడారు. రానున్న సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలో 74 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిందని వివరించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులు 24 గంటల్లోనే చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్న భోజన పథకానికి నాణ్యమైన బీపీటీ బియ్యం అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న 10 శాతం బ్రోకెన్ రైస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించిందన్నారు.

ప్రతి ధాన్యం బస్తాకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేసి, రైతు నుంచి ఫెయిర్ ప్రైస్ షాప్ వరకు పూర్తి వివరాలు తెలుసుకునే వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. వాట్సాప్ ద్వారా రైతులు ధాన్యం విక్రయించుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు.

గన్నీ బ్యాగులు, గోదాములు, రవాణా, తేమ శాతం వంటి అంశాల్లో పారదర్శకత పెంచేందుకు చర్యలు తీసుకున్నామని నాదెండ్ల తెలిపారు. ఖరీఫ్ నుంచి రైతు సేవా కేంద్రాల్లోనే గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచామన్నారు. రవాణా జాప్యాన్ని నివారించేందుకు ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులను కూడా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్లు, స్కానర్లతో లారీల కదలికలను పర్యవేక్షించే వ్యవస్థ అమలు చేస్తున్నామని చెప్పారు. తేమ కొలిచే మాయిశ్చర్ మీటర్లు అన్ని చోట్లా ఒకే కంపెనీ, ఒకే మోడల్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 90 శాతం ఏర్పాటు పూర్తవగా, ఖరీఫ్ నాటికి 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999